# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :215 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 30-10-2024 | పేజీలు:4 వెల: 2.00


## సచివాలయ సిబ్బందిపై నిఘా..

హైదరాబాద్,బెటాలియన్ కానిస్టేబుళ్ల తిరుగుబాటుతో సచివాలయ భద్రతాధికారులు అప్రమత్తమయ్యారు. సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న టీజీఎస్పీ అధికారులు, కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేస్తూ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సోమవారం మెమో జారీ చేశారు. సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బందిపై నిఘా ఉన్నదని హెచ్చరించారు. 'ఏం చేస్తున్నారు..? ఎకడికి వెళ్తున్నారు..? ఎవరిని కలుస్తున్నారు..? ఎవరితో మాట్లాడుతున్నారు ? సోషల్ మీడియాలో ఏ పోస్టులు పెడుతున్నారు ? వంటి విషయాల మీద నిఘా ఉంటుంది' అని పేర్కొన్నారు. ధర్నాల్లో పాల్గొనవద్దని, పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో 163 సెక్షన్ అమలులో ఉన్నది కాబట్టి, ధర్నాలు చేయొద్దని కుటుంబసభ్యులకు, బంధువులకు, మిత్రులకు, తోటి సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియాలో పోలీసులకు వ్యతిరేకంగా పోస్టులు పెడితే తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్ తో ఏపీని అభివృద్ధి : బండి సంజయ్



విశాఖపట్నం : కేంద్రంలో, ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజిన్ పాలన కొనసాగుతున్నందున గతంతో పోలిస్తే ఏపీని రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేసుకునే అవకాశాలున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రాజకీయాలను, పంతాలు, పట్టింపులను పక్కనపెట్టి అభివృద్ధికి సహకరించాలని, తద్వారా ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దామని పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో నిర్వహించిన "రోజ్ గార్ మేళా" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి సంజయ్ ఈ సందర్భంగా తన చేతుల మీదుగా 110 మందికి ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీ భరత్, స్థానిక మేయర్ హరి వెంకట కుమారి , ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఏపీలో అనేక ప్రసిద్ధ ఆలయాలు, పర్యాటక ప్రదేశాలున్నందున పర్యాటక రంగంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు, ఎన్ని విమర్శలొచ్చినా లెక్క చేయకుండా అనుకున్న లక్ష్యాన్ని అధిగమించేలా అహర్నిశలు పనిచేస్తున్న మహనీయుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని కొనియాడారు. మోదీ కృషి ఫలితంగా ఆర్థిక ప్రగతిలో భారత్ 5వ స్థానానికి చేరుకుందన్నారు. 2028 నాటికి భారత్ మూడో స్థానానికి చేరుకోవడం తథ్యమన్నారు. మోదీ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయబోతోందని, ఇప్పటికే దాదాపు 8 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. మోదీ ఆలోచనల మేరకు, వారి కృషి వల్ల అనేక మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలనే ధ్రుఢ సంకల్పంలో భాగంగా ఈరోజు దేశవ్యాప్తంగా 51 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా వైజాగ్ లో జరిగే ఈ కార్యక్రమానికి హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని మోదీ ప్రకటించారన్నారు. ఇచ్చిన మాట మేరకు ఇప్పటి వరకు 8 లక్షల మందికి అపాయిట్ మెంట్ లెటర్లు ఇచ్చామన్నారు బండి . పైరవీలకు తావు లేదని, . నోటిఫికేషన్ల పేరుతో జాప్యం చేయడం లేదని అంటూ. అవినీతి ఆరోపణలు లేకుండా నిర్ణీత గడువులోగా రిక్రూట్ మెంట్ నిర్వహించి పరీక్షల ప్రక్రియను పూర్తి చేసి నియామక పత్రాలు అందజేస్తున్నామన్నారు.. ఏ విభాగంలోనైనా ఖాళీలుంటే ఆ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అంటూ ఆ పరిస్థితి రాకూడదనే వెంటవెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. మోదీ ప్రధాని కాకముందు ప్రపంచ ఆర్థిక ప్రగతిలో మనదేశం 11వ స్థానంలో ఉండేదని గుర్తు చేశారు.. మోదీ అద్భుతమైన పాలనా దక్షతవల్ల ఇయాళ 5వ స్థానంలోకి అడుగుపెట్టామన్నారు.. మరో 4 ఏళ్లలో అంటే 2028 నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానానికి చేరుకుని అమెరికా, చైనాతో పోటీ పడతామని ధీమా వ్యక్తం చేశారు."ఆత్మనిర్భర భారత్" అంటే మన దేశం అన్ని రంగాల్లో స్వయం సమ్రుద్ధి సాధించడమే కాకుండా ప్రతి ఒక్కరూ తమ కాళ్లపై తాము నిలబడటమే. కరోనాతో ప్రపంచమంతా వణికిపోయింది. అమెరికా వంటి అగ్రదేశం కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. అక్కడి ప్రజలు ఆర్థికంగా చితికిపోయారు. కానీ మోదీ దూరద్రుష్టితో ప్రకటించిన ఆత్మనిర్భర భారత్ ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసింది. ఏ వర్గాలైతే ఉద్యోగాల కోసం అర్రులు చాచాయోఆ వర్గాలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని స్టాండప్ ఇండియా ఏర్పాటు చేశారు. స్టార్టప్ ఇండియా, మేక్ ఇండియా పేరుతో వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు, ఈ కామర్స్, ఎంఎస్ఎంఈ, సాంప్రదాయ ఇంధన, సేవా రంగాల్లో అగ్ర దేశాలతో పోటీ పడేలా దూసుకుపోతున్నమన్నారు. మోదీ రి విజన్ వల్ల వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. మన దేశ జనాభాకు సరిపడ వడ్లు పండించడంతోపాటు విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే స్థాయిలో ఉన్నామన్నారు కేంద్ర మంత్రి . ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా మారిందని, ఒకప్పుడు చక్కెర దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసుకునే వరకు వెళ్లినామని తెలిపారు. .గతంలో జన్ ధన్ ఖాతాలను ప్రారంభిస్తేచదువురాని వాళ్లతో బ్యాంకు అకౌంట్లు ప్రారంభిస్తే ప్రయోజనం ఏముందని హేళన చేశారన్నారు బండి సంజయ్. కానీ సంక్షేమ పథకాల లబ్ది నేరుగా వారికే ఆ ఖాతాలో ద్వారానే అందుతున్నాయన్నారు.

### ఎపికి భారీగా నిధులు

పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడమే కాకుండా దాదాపు రూ.13,500 కోట్లు కేంద్రం ఇప్పటి వరకు మంజూరు చేసిందని బండి సంజయ్ చెప్పారు. అమరావతి డెవలెప్ మెంట్ కోసం రూ.15000 కోట్లు ఇవ్వబోతున్నామని అన్నారు. ఇప్పటికే 3 వేల కోట్లు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు..కేంద్ర భాగస్వామ్యంతో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేసుకోబోతున్నమన్నారు. . భూసేకరణ అయ్యే ఖర్చులో కేంద్ర రాష్ట్రాలు సగం సగం భరించాలని చెప్పారు. కానీ రాష్ట్ర పరిస్థితి ద్రుష్ట్యా పూర్తిగా కేంద్రమే భరిస్తుందన్నారు. కొత్తగా రూపు దిద్దుకుంటున్న విశాఖపట్నం రాయపూర్ ఎక్స్ ప్రెస్ హైవేతే వైజాగ్ రూపరేఖలే మారతాయన్నారు. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ఏర్పాటు చేసుకోవడంతోపాటు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భద్రాచలం - కొవ్వూరు, కాళహస్తి-నడికుడి, కోటిపల్లి-నర్సాపురం, రాయదుర్గం-రాయచూర్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం నిధులిస్తోందని చెప్పారు. విమానయాన రంగం విషయానికొస్తే%8%. ఆ శాఖ మంత్రి ఉత్తరాంధ్రకు చెందిన వ్యక్తే కావడంవతో . భారీ ఎత్తున విమానాశ్రయాల అభివృద్ధికి క్రుషి చేస్తున్నారని చెప్పారు.. తిరుపతి, వైజాగ్, విజయవాడ విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేసే పనిలో ఉన్నారన్నారు.. ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లాలోని భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి అనుమతి లభించిందని అంటూ, . విమానాశ్రయాల్లో మౌలిక వసతుల కోసమే వెయ్యి కోట్లకుపైగా ఖర్చు చేసినామన్నారు.. స్మార్ట్ సిటీ పథకం కింద విశాఖపట్నం, తిరుపతి, కాకినాడ, అమరావతి నగరాల అభివృద్ధి కోసం దాదాపు 8 వేల కోట్ల రూపాయలకుపైగా నిధులు మంజూరు చేసిందని చెప్పారు. మొన్నటి కేబినెట్ లోనే మొన్ననే అమరావతి మీదుగా రైల్వే లైన్ నిర్మాణానికి 2వేల 200 కోట్ల నిధులు కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.


## కాంగ్రెస్ తీసుకుని వచ్చిన మార్పు ఇదే

హైదరాబాద్,అక్టోబర్29: కాంగ్రెస్ పాలనలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు గణనీయంగా తగ్గిపోయాయంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుతున్నాయని, తెలంగాణ ఆర్థిక అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహార మంత్రిత్వ శాఖ నివేదికను కోట్ చేస్తూ మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజా నివేదిక ప్రకారం 2023-24 తో పోలిస్తే 2024-25 జూలై నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు తెలంగాణలో గణనీయంగా తగ్గినట్టు వెల్లడించిందని తెలిపారు. ఈ తగ్గుదల రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రభావం చూపిస్తూ, ఉద్యోగ అవకాశాలు తగ్గడం, తద్వారా ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వసూళ్లు క్షీణించిందని తెలిపిందన్నారు. ఇది తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి గొడ్డలి పెట్టు అంటూ ఆయన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్టార్టప్ తెలంగాణ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్టు చెప్పుకుంటుందని... కానీ వాస్తవాలకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయన్నారు.



కొత్త కంపెనీల సంఖ్య పడిపోవడం, లక్ష్యాన్ని చేరుకోకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల తెలంగాణలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కోల్పోవడమే కాక ఆర్థిక అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని చెప్పుకొచ్చారు. ఇదీ... తెలంగాణలో కాంగ్రెస్ తెచ్చిన అసలైన మార్పు అంటూ హరీష్ రావు పోస్టు చేశారు.

## విమాన సంస్థలపై నారాయణ ఫైర్.. కారణమిదే



న్యూఢిల్లీ, అక్టోబర్ 29: విమాన టికెట్ల ధరలపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఫైర్ అయ్యారు. టికెట్ ధరలకు సంబంధించి కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు నారాయణ లేఖ రాశారు. విమాన ప్రయాణికులను విమాన సంస్థలు దోచుకుంటున్నాయని మండిపడ్డారు. మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కలిపిస్తే ప్రైవేట్ విమానయాన సంస్థలు అడ్డగోలుగా టికెట్ రేట్లు పెంచుతున్నాయని వ్యాఖ్యలు చేశారు. ప్రయాణ దూరం మారనప్పుడు టికెట్ ధరలు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. ప్రజలను లూటీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఇంటలిజెన్స్ విభాగం ఏం చేస్తోంది....

భారత్ దేశ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఫ్లైట్ టికెట్ ధరలు నిర్ణయించాలని సూచించారు. విమానయాన టికెట్ల రేట్లపై నియంత్రణ ఉండాలన్నారు. విమానయాన శాఖ ప్రజల కోసం పని చేయాలన్నారు. విమానయాన టికెట్ల ధరలు ప్రజలకు అనుకూలంగా ఉండాలని వెల్లడించారు. కార్పొరేట్ వ్యక్తులే కాదు సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా విమానాల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. విమానయాన సంస్థలకు బాంబు బెదరింపులు వస్తుంటే ఇంటలిజెన్స్ విభాగం ఏం చేస్తోందని ప్రశ్నించారు. సైకలాజికల్ టెర్రర్‌కు గురి చేస్తున్నారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఉగ్ర మూకలు రెచ్చిపోతున్నాయన్నారు. విమానాలకు బాంబు బెదిరింపులు రావడం ఇంటెలిజెన్స్ వైఫల్యమంటూ విరుచుకుపడ్డారు. విమానయాన సంస్థలు టికెట్లు ధరలను నియంత్రించకపోతే అది కేంద్ర ప్రభుత్వ వైఫల్యం అవుతుందన్నారు. ప్రపంచంలో హంగర్ ఇండియా 112 వ స్థానంలో ఉందన్నారు. ట్రైన్‌లో కూడా వందే భారత్ పేరిట టికెట్ల రేట్లు పెంచారని నారాయణ పేర్కొన్నారు.

### ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపులు

కాగా.. గత కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. అలాగే ఇటీవల శంషాబాద్ విమానాశ్రయానికి కూడా బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. వారం వ్యవధిలోనే ఎన్నో బాంబు బెదిరింపు కాల్స్ రావడం కలకలం రేపింది. నాలుగు రోజు క్రితం కూడా ఎయిర్‌పోర్టుకు ఇదే తరహా కాల్ వచ్చింది. హైదరాబాద్ నుంచి చండీగఢ్ వెళుతున్న ఇండిగో విమానంలో బాంబ్ పెట్టామని గుర్తు తెలియని వ్యక్తులు విమానయాన సిబ్బందికి ఫోన్ చేసి బెదిరించారు. అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ భద్రత సిబ్బంది విమానంలో తనిఖీలు చేపట్టారు. విమానంలో ఉన్న 130 మంది ప్రయాణికులు కిందకు దింపి చెక్ చేశారు. అయితే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వారం వ్యవధిలో వచ్చిన బాంబు బెదిరింపులపై దాదాపు ఐదు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. ఇదే రోజు దేశ్యాప్తంగా మొత్తం 20 విమానాలకు కూడా బాంబు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు.

## కేవలం అందువల్లే రాష్ట్ర ఆదాయం తగ్గింది

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, రాష్ట్ర ఆదాయం తగ్గిందన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిస్పందించారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి పనులు చేయకుండా కాంగ్రెస్ మంత్రులు, నాయకులు తమ జేబులు నింపుకుంటున్నారు. అందువల్లే ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోతున్నరాని జగదీష్ రెడ్డి ఆరోపించారు. అలాగే రుణమాఫీ పైసలు, 4 వేలు పెన్షన్, మహిళలకు ఇస్తానన్న రూ.2500, ఆటో కార్మికులకు ఇస్తానన్న రూ.12 వేలు, రైతు కూలీలకు ఇస్తానన్న రూ.1000, పెళ్లి చేసుకున్న ఆడపిల్లలకు రావాల్సిన తులం బంగారం ఇవ్వన్నీ కాంగ్రెస్ మంత్రులు, నాయకుల జేబుల్లోకి పోతున్నాయి. అందుకే రాష్ట్ర ఆదాయం తగ్గిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే



వరకు బీఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ఇందిరా డెయిరీ..



హైదరాబాద్,మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా డెయిరీని రూపొందించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో ఇందిరా డెయిరీ లోగో ఆవిష్కరణ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఉపముఖ్యమంత్రి మాట్లాడారు. మహిళా డెయిరీలో పాల విక్రయాలు, వెన్న పాల ఉత్పత్తి ద్వారా స్వయం సమృద్ధి జరుగుతుందన్నారు. మహిళా డెయిరీపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మహిళలకు రుణాల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. మహిళల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. మహిళా డెయిరీపై బీఆర్ఎస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. డెయిరీ పట్ల వ్యవహరించిన వైఖరి సరైనది కాదన్నారు. మహిళా డెయిరీలో 61 వేల మంది సభ్యులతో 40 లక్షల డిపాజిట్స్ ఉన్నాయన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళ డెయిరీపై దృష్టి సారించామన్నారు. మధిర నియోజకవర్గంలో రెండున్నర లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఏడాదిలో మహిళల ఆదాయం నెలకి 24 కోట్లు రూపాయలు పాల మీదనే సంపాదించవచ్చన్నారు. పాల ఉత్పత్తులన్నింటిని కలిపితే 500 కోట్లు సంపాదించవచ్చని పేర్కొన్నారు. ఇందిరా డెయిరీ ద్వారా దేశం మొత్తం మధిర వైపే చూడాలన్నారు. నియోజకవర్గంలో మూడు ఆనకట్టలు కట్టామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## రేవంత్ ప్రభుత్వంతో అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్,అక్టోబర్29: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తమ వైఫల్యాలను, అవినీతిని ఎండగడుతున్నందుకు బీఆర్ఎస్ పార్టీ మీద వాళ్లు అసహనంతో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపడంలో మద్దతు పలికిన బీఆర్ఎస్ నాయకులు, సోషల్‌మీడియా వారియర్స్‌కు ఈ సందర్భంగా కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. గత రెండు రోజులుగా మనం చూసింది సుదీర్ఘమైన రాజకీయ కక్ష సాధింపుల ప్రహసనంలో తొలి అంకం మాత్రమే అని కేటీఆర్ అన్నారు. రానున్న రోజుల్లో అనేక విధాలుగా బురదజల్లేందుకు ప్రయత్నిస్తారని చెప్పారు. అందుకే ఈ కుట్రలు, వ్యక్తిగత దాడులు, అబద్ధపు ప్రచారాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులు పెడతారని.. డీప్‌ఫెక్ టెక్నాలజీతో వీడియోలు వదులుతారని.. పెయిడ్ ఆర్టిస్టులతో నాటకాలు వేస్తారని కేటీఆర్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలు తమ పెయిడ్ సోషల్‌మీడియా ట్రోల్స్ అందరూ మనపై దాడికి ఏకమవుతారని పేర్కొన్నారు. ఈ దాడులను చూసి ఆగం కావద్దని.. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటంలో ఏ మాత్రం పక్కకు జరగవద్దని సూచించారు. తెలంగాణ ప్రజల బాగు కోసం మనం చేస్తున్న పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అవినీతి, అసమర్థత, ద్వంద్వ నీతిని ఎప్పటికప్పుడు బయటపెడదామని సూచించారు. ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాల అమలులో రేవంత్ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల ముందు పెట్టి ప్రజాక్షేత్రంలో శిక్షిద్దామని పిలుపునిచ్చారు.

### విద్యుత్ భారం పడకుండా కాపాడారు..ఈఆర్సీకి కెటిఆర్ కృతజ్ఞతలు

హైదరాబాద్,విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి ఈఆర్సీ తిరస్కరించినందుకు రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.18500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు విజయ సూచికగా ఈ సంబురాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాల్లో సంబరాలు జరపాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పది నెలల కాలంలోనే 18500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని కేటీఆర్ అన్నారు. ప్రజలపై విద్యుత్ భారం మోపడాన్ని ప్రధాన ప్రతిపక్షంగా వ్యతిరేకించామని తెలిపారు. పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని దీనిపై ఈఆర్సీపి ఒప్పించలిగామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షంగా తమ వాదనలోని సహేతుకత, న్యాయాన్నిను ఈఆర్సీ గుర్తించి విద్యుత్ చార్జీల



పెంపు ప్రతిపాదనను తిరస్కరించిందని అన్నారు. విద్యుత్ పెంపు ప్రతిపాదనలను తిరస్కరించి నందుకు ఈఆర్సీ చైర్మన్ శ్రీ రంగారావు, సభ్యులు మనోహర్ రాజు, కృష్ణయ్యకు తెలంగాణ ప్రజల తరపున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. విద్యుత్ చార్జీల పేరిట రూ. 18,500 కోట్ల అదనపు భారం ప్రజలపై మోపడాన్ని హైదరాబాద్, నిజామాబాద్, సిరిసిల్లలో నిర్వహించిన మూడు బహిరంగ విచారణలలో తాము తీవ్రంగా వ్యతిరేకించామని కేటీఆర్ తెలిపారు. ఇది తెలంగాణ ప్రజల విజయం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ, తెలంగాణ మంత్రులు

అమరావతి, అక్టోబర్ 29 : తిరుమల, అక్టోబర్ 29: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. శ్రీవారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంచి ఆ శ్రీనివాసుడిని దర్శించుకుంటారు భక్తులు. వారాంతాలు, సెలవుల్లో శ్రీవారిని దర్శించుకునే వారి సంఖ్య మరింత పెరుగుతుంది. అలాగే శ్రీవారిని దర్శించుకుని భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇదిలా ఉండగా మంగళవారం తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు శ్రీవారి సేవలో తరించారు. మంత్రులకు స్వాగతం పలికిన ఆలయ అధికారులు.. దర్శనానంతరం శ్రీవారి లడ్డూ ప్రసాదాలను వారికి అందజేశారు. అలాగే నిర్మాత నాగ వంశీ కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## సంపాదకీయం

బుధవారం 30-10-2024

# బాధ్యతా రాహిత్యం!

బాధ్యత అంటే- ఎవరు చెప్పినా చెప్పకపోయినా మన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించడం. 'బాధ్యతలకు మానసిక సుఖానికి చుక్కెదురు' అంటాడో రచయిత. వ్యక్తిగత స్వార్థాన్ని పక్కనపెట్టి ఒక పనిని తన భుజస్కందాల మీద ఎత్తుకోవడం బాధ్యత. కుటుంబంలో తల్లిదండ్రులు బాధ్యతతో వ్యవహరించినట్లే%ొ% తమ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులూ బాధ్యతతో మెలుగుతారు. ఇది అనాదిగా వస్తోన్న ఒక సంప్రదాయం. అలాగే, ప్రజల పట్ల బాధ్యత కలిగి వుండటం పాలకుల కర్తవ్యం. ప్రజలు సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తెరిగేలా చైతన్యపర్చడం కూడా పాలకుల విధి. 'మనం ఏ పార్టీలకు చెందిన వాళ్ళమయినా, మనందరం ఉన్నత స్థాయిలో గౌరవ మర్యాదలనూ, యుక్తాయుక్త వివేచనను కాపాడుకోవడం ఎంతైనా ముఖ్యం. విమర్శ కేవలం విధానాలకు, కార్యక్రమాలకు సంబంధించి మాత్రమే జరగాలి. ఏ దశలోనూ, ఏ రూపంలోనూ అది వ్యక్తిగత విమర్శగా, వ్యక్తిగత దూషణగా దిగజారిపోకూడదు. మనం రూపొందించుకున్న ప్రమాణాలు ఆదర్శంగా వుండాలి' అంటారు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. నేటి రాజకీయాలలో వ్యక్తిగత దూషణలు ఒక స్థాయిని మించిపోయాయంటే అతిశయోక్తి కాదు. కానీ, మాట్లాడే మాటకు, నిర్వర్తించే ఆచరణకు పొంతన లేనితనం, బాధ్యతా రాహిత్యం సర్వసాధారణం అయిపోయింది. ఇటీవల రాష్ట్రంలో డయేరియాతో ప్రజలు వాంతులు, విరేచనాలతో అనారోగ్యం పాలయి, కొన్ని మరణాలు కూడా సంభవించాయి. విజయనగరం జిల్లా గుర్లలో డయేరియా ఘటనకు సంబంధించి%ొ% 'ఇక్కడ డయేరియా తీవ్రం కావడానికి బహిరంగ మలవిసర్జనే కారణమని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు' అంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వయంగా సెలవిచ్చారు. అంతేకాదు%ొ% 'ప్రజలకు కూడా ఈ విషయంలో బాధ్యత వుందని, వారు బహిరంగ మలవిసర్జన వంటి అలవాట్లను మానుకోవాలని' కోరారు. దాచేపల్లిలో డయేరియా వల్ల ఇద్దరు మృతి చెందారని అధికారులు చెప్తుంటే, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి మాత్రం%ొ% ఒకరు కూల్ డ్రింక్ తాగడంతో అది వికటించి మరణించాడని, మరొకతను కిడ్నీ సమస్యతో చనిపోయాడని చెపుతున్నారు. 'రోజూ కాలేజీకి వెళ్లే తమ కుమారుడికి అనారోగ్యం ఏమీ లేదని, వాంతులు, విరేచనాలతో చనిపోతే, కూల్ డ్రింక్ తాగి చనిపోయాడని మంత్రి సత్యకుమార్ చెప్పడం దారుణం' అని మృతుని తల్లిదండ్రులు వాపోతున్నారు. అప్పుల బాధతో రైతులు బలవన్మరణాలకు పాల్పడినప్పుడు%ొ% మానసిక సమస్యల వల్లే ఇవి జరుగుతున్నాయని, పరిహారం కోసమే అలా చేస్తున్నారని అన్నదాతలను కించబరిచేలా వ్యాఖ్యానాలు చేసిన దాఖలాలూ వున్నాయి. నిరుద్యోగం, ఆకలి, పేదరికం, రక్తహీనత ఈ దేశ బాలబాలికలను, యువతీ యువకులను మృత్యుముఖంలోకి నెడుతున్న దుస్థితిని ఇటీవల వచ్చిన అనేక నివేదికలు తేటతెల్లం చేశాయి. నీటి కాలుష్యం వల్ల వ్యాపించిన డయేరియాకు బహిరంగ మలవిసర్జనే కారణమని, అందుకే డయేరియా వ్యాపించిందని బాధ్యతాయుత పదవిలో వున్నవారే చెపుతున్నారు. ఈ దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా ఈ అలవాటు కొనసాగుతోంది. ఇది ఈనాటిది కాదు. అయితే, దీన్ని నివారించాల్సిన బాధ్యత ఎవరిది? 'గ్రామాలు అభివృద్ధి చెందితే, దేశం అభివృద్ధి చెందుతుంది' అని గాంధీజీ అన్నారు. మరి ఆ గ్రామాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలది కాదా? ప్రజలకు కూడా బాధ్యత వుందని చెపుతున్న డిసిఎం గారు%ొ% తమ బాధ్యతను మాత్రం విస్మరించారు. కూల్‌డ్రింక్ వల్లే మృతి చెందాడని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రే చెప్పడం పలాయనవాదంకాక మరేమిటి? 'అధికారాన్ని చేపట్టదలచినవాడు బాధ్యతలను కూడా నెత్తిన వేసుకుతీరాలి' అంటాడు తెన్నేటిసూరి చెంఘిజ్ ఖాన్ నవలలో. సమస్య ఎందుకొచ్చింది? దాన్నెలా పరిష్కరించాలి అన్న కోణంలో కాకుండా, ఆ సమస్యను గత ప్రభుత్వంపైకో, బాధితులపైకో నెట్టేయడం ద్వారా సమస్యను తప్పుదోవ పట్టించే వైఖరి తీసుకుంటున్నారు. 'సమస్యను పరిష్కరించలేకున్నా మనమంతా సమస్యలో భాగమే' అంటాడో రచయిత. ప్రజలకు రక్షణగా వుంటామని సవాలక్ష హామీలు, వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత 'తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి' అన్న ధోరణిలో వ్యవహరించడం శోచనీయం.

# జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన..




న్యూఢిల్లీ,దేశంలో జనగణన (సెన్సస్) జరపాలని కేంద్ర ప్రభుత్వం కోరినట్లు తెలిసింది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకు కొనసాగుతుంది. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. అది 2028కి ముగుస్తుందని వెల్లడించారు. అయితే, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే అన్న ఆందోళన వ్యక్తమవుతోంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-82, ఆర్టికల్-170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమీషన్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలోని అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత విభజన జరిగితే దక్షిణాది దృశ్యాలు తీవ్రంగా నష్టపోతాయి. ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002 దేశంలో నాలుగుసార్లు నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973లో నిర్ణయించడం జరిగింది. జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారుతుందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ దేశంలో ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది ఆధారాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు. అంటే గత 50 సంవత్సరాల నుంచి దేశంలో నియోజకవర్గాల పెరుగుదల నిలిచిపోయింది. దీనికి కారణం 1976 తరువాత దక్షిణాది నివేదికలు కేంద్ర ప్రభుత్వ జనాభా నియంత్రణ కార్యక్రమాలను పాటించి జనాభా నియంత్రణలోకి తెచ్చి దేశాభివృద్ధికి దోహదం చేశాయి. కానీ ఉత్తరాది లేకుండా పెరుగుదలలు జనాభాను అడ్డు అదుపు చేస్తూ పోయాయి. జనాభా నియంత్రణ చేసినందుకు శిక్షగా దక్షిణ భారతాలు తమ నియోజకవర్గాలు కోల్పోవాల్సి వస్తుంది. అదే ఉత్తర భారత ప్రదర్శనలు తాము చేసిన తప్పుకు బహుమతిగా నియోజకవర్గాలు పెరుగుతాయి. కనుక జనాభా నిష్పత్తి ఆధారంగా కాకుండా రాజ్యాంగంలో ఆర్టికల్ 81 కు సవరణ చేయడం ద్వారా దక్షిణ భారత నమూనాలు నష్టపోకుండా కొత్త ఫార్ములా తీసుకురావాలి.

స్వతంత్రం వచ్చిన తరువాత దక్షిణ భారత ధ్రువీకరణలు అన్ని రంగాలలో ప్రగతిని సాధించి ఈ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాయి. జనాభాను నియమంగా పాటించడం వల్ల దేశ జనాభాలో 18 శాతం మాత్రమే ఉన్నా దేశ జీడీపీలో 35 శాతం వాటా దక్షిణాది ప్రకారం ఉంది. ఇక తలసరి ఆదాయం విషయానికి వస్తే జాతీయ సగటు కంటే అధికంగా నమోదు చేసుకొని మొదటి 5 స్థానాల్లో నిలుస్తున్నాయి. మిగిలిన 24 చిత్రాలలో దక్షిణ భారత దేశాలు ఆర్థికంగా అత్యంత బలంగా ఉన్నాయి. దేశంలో వసూలయ్యే పన్నుల వాటాలో సింహ భాగం దక్షిణాది పన్నుల నుంచి వస్తున్నది. కానీ ఇక్కడి నుండి వచ్చే పన్నుల్లో అత్యధిక శాతం ఉత్తర భారతదేశంలో ఖర్చు చేస్తున్నారు. మానవాభివృద్ధి సూచి మొదలుకొని అన్ని అభివృద్ధి సూచిల్లో దక్షిణాది నిర్దేశాలు ముందువరుసలో ఉన్నాయి. కానీ దేశంలో ఎప్పుడో ఒకటి అర తప్ప అత్యధిక భాగం ఉత్తరాది నాయకుల పెత్తనమే ఉంటుంది. ఎందుకంటే అన్ని పార్టీల్లో వారి సంఖ్య అత్యధిక కావడం వల్ల. కనుక ఉత్తరాది చిత్రాలకు అత్యధికంగా లభిస్తుంది. ఇప్పటికే అన్యాయంగా జరుగుతున్న దక్షిణ భారత భావనలకు ఇప్పుడు జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పెంపుదల చేస్తే మరింత అన్యాయం జరుగుతుందనే వ్యక్తమవుతుంది. చివరిసారిగా 2011లో జనగణన. ఆ తర్వాత 2021లో జరగాల్సి ప్రత్యక్ష కోవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గుదల జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతుందని ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. విపక్ష పార్టీలు సైతం జనగణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. దీనితో దిగొచ్చిన ఎన్డీయే ప్రభుత్వం జనగణన చేపట్టి.. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలని ఆలోచిస్తున్నది. ఒకవేళ అదే గనుక జరిగితే దక్షిణాది చిత్రాలకు మొత్తం కలిపి 165 స్థానాలు మాత్రమే ఉంటాయి. మిగిలిన 24 స్థానాలకు 683 స్థానాలు ఉంటాయి. ఇందులో కూడా అత్యధిక స్థానాలు గంగానది తీర ప్రాంతాలు, హిందీ భాష మాట్లాడే చిత్రాలకు అందుబాటులో ఉన్నాయి. ఒక్క ఉత్తరప్రదేశ్‌లో 63 స్థానాలు పెరిగి 143 స్థానాలు అవుతాయి. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, మహారాష్ట్ర ఈ నాలుగు స్థానాల్లో గెలిస్తే చాలు దేశాన్ని పాలించవచ్చు. దక్షిణ భారతాలు ఈ దేశాన్ని పాలించే అవకాశం శాశ్వతంగా కోల్పోయి మైనారిటీ ప్రజలుగా, మైనారిటీ సాక్షిగా మిగిలిపోతాయి. బీజేపీకి దక్షిణ భారతదేశంలో సమీప భవిష్యత్తులో బలం పెరుగుతుందనే నమ్మకం పోయింది. మొన్నటి వరకు అధికారంలో ఉన్న కర్ణాటక కూడా చేజారిపోయింది. ఈ నేపథ్యంలో ఉత్తర భారతదేశంలో సీట్లు పెంచుకోవటం ద్వారా లబ్ధిపొందాలని బీజేపీ చూస్తున్నది. కానీ అదే జరిగితే ఉత్తర, దక్షిణ భారత దేశాల ప్రజల మధ్య విభజనకు దారి తీస్తుంది. దక్షిణాది ప్రజలు తమకు అన్యాయం జరుగుతుందని బలంగా నమ్ముతారు. అది తిరుగుబాటుకు దారి తీస్తుంది. రాజకీయ వైషమ్యాలు పక్కన పెట్టి దక్షిణ భారత ప్రదర్శనల నాయకులంతా ఒక్కతాటిపైకి వచ్చి దేశంలో అన్యాయానికి గురవుతున్న అనేక చిన్న చిత్రాలను కలుపుకొని ఉద్యమించాలంటే శాశ్వత బానిసలుగా మిగిలిపోవాల్సి వస్తుంది.

# కొత్త సిజెఐ ఆగమన వేళ...సవాళ్లలో న్యాయ వ్యవస్థ...

న్యూఢిల్లీ,భారత దేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సి.జె.ఐ)గా జస్టిస్ సంజీవ్ ఖన్నాను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. సి.జె.ఐ డి.జె. చంద్రచూడ్ నవంబరు 10వ తేదీన దిగిపోనుండగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆ మరుసటి రోజు బాధ్యతలు స్వీకరిస్తారు. ఆరు మాసాలు పదవిలో వుండి 2025 మే 13న రిటైర్ అవుతారు. సుప్రీంకోర్టుకు న్యాయమూర్తుల నియామకాలు, ప్రధాన న్యాయమూర్తి ఎంపికలు నిరంతర ప్రక్రియే అయినా ఎప్పటికప్పుడు కొత్త కోణాలు, విమర్శలు, ఆరోపణలు, అంచనాలు సాగుతుంటాయి. రాజ్యాంగ రక్షణ కీలక కర్తవ్యంగా మారిన ప్రస్తుత సందర్భంలో సుప్రీం కోర్టు పాత్ర న్యాయమూర్తుల నేపథ్యం కూడా కీలకంగా తయారైంది. 2024 ఎన్నికల్లో బిజెపి స్వంతంగా మెజార్టీ తెచ్చుకోలేకపోవడానికి రాజ్యాంగంపై దాడి ఒక కారణమనేది నిస్సందేహం. సంపూర్ణమైన ఆధిక్యత లేదంటే అంతకు మించిన సంఖ్యాబలం కలిగిన ఏకపార్టీ ప్రభుత్వాలున్నప్పుడు న్యాయ వ్యవస్థ ఒకింత ఆలోచించి అడుగు వేస్తుందనేది ఇన్నేళ్ల అనుభవం. నిబద్ధ న్యాయ వ్యవస్థ గురించి కూడా ఎమర్జన్సీలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మాట్లాడేవారు. అనేక కోణాల్లో అత్యవసర పరిస్థితిని మించిన మోడీ పాలనలోనూ అదే పరిస్థితి చాలాసార్లు ప్రత్యక్షమైంది. మాజీ న్యాయమంత్రి కీర్తిశేషులు అరుణ్ జైట్లీ విస్తృత ప్రజా మద్దతుగల ప్రభుత్వాలను న్యాయస్థానాలు ఆదేశించడం ఏమిటని ఒక దశలో ప్రశ్నించారు కూడా. ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ రోజూ అదే చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాలలోనూ వేర్వేరు ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు తమ తమ అనుకూలతలను బట్టి కోర్టులపై వ్యాఖ్యలు చేయడం తెలిసిన విషయమే. మోడీ హయాంలో రాఫెల్ కుంభకోణం వంటివి కూడా కోర్టులలో తేలిపోయాయి. అయోధ్య తీర్పు, శబరిమల వివాదం, 370 అధికరణం కాశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తి, పౌరసత్వ సవరణ చట్టం, ఇ.వి.ఎం లు, ఎన్నికల బాండ్లు ఇంకా అనేక అంశాల్లో అత్యున్నత న్యాయస్థానం తీరు అసంతృప్తి మిగిల్చింది. రాజకీయ నేతలు, మీడియా ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, ఆఖరుకు ముఖ్యమంత్రుల వంటి వారిపై కేసులలోనూ కోర్టులు భిన్న ప్రమాణాలు పాటించడం ప్రశ్నార్థకమైంది. మాజీ సి.జె.ఐ లు, ఇతర న్యాయమూర్తులు కూడా విమర్శలను బేఖాతరు చేసి పదవులలో పునరావాసం పొందారు. బలమైన కార్యనిర్వాహక వర్గం (ఎగ్జిక్యూటివ్) వుంటే న్యాయ వ్యవస్థ గట్టి వైఖరి తీసుకోవడానికి కాస్త తటపటాయిస్తుందని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజరు కిషన్ కౌల్ అన్నారు.

### చంద్రచూడ్ టు సంజీవ్ ఖన్నా

గత కొన్నేళ్లలోనూ అత్యధిక కాలం దాదాపు రెండేళ్లు పదవిలో వుంటున్న సిజెఐగా చంద్రచూడ్ హయాంలో ఎన్నికల బాండ్లపై వెలువడిన తీర్పు ప్రత్యేకించి చెప్పుకోదగింది. ఎస్.సి వర్గీకరణ, పారిశ్రామిక ఆల్కహాల్‌పై పన్ను, గనులపై రాష్ట్రాల పన్ను హక్కు వంటి విషయాల్లో చివరి ఘట్టంలో తీర్పులిచ్చిన చంద్రచూడ్ ముందు ఇంకా రెండు మూడు కీలక కేసులున్నాయి. ఏమైనా స్వలింగ వివాహాల వంటి సామాజికాంశాల్లో సంచలన తీర్పులకు ఆధ్వర్యం వహించినా రాజకీయ రాజ్యాంగ అంశాల్లో మిశ్రమ వ్యాఖ్యలే మూటకట్టుకున్నారు. ప్రత్యక్ష ప్రసారాలు విస్తృతం చేయడం, సుప్రీం కోర్టులో డిజిటల్ సదుపాయాలతో వార్ రూం ఏర్పాటు చేయడం సి.జె.ఐ చంద్రచూడ్



విజయాలుగా ప్రచారమవుతున్నాయి. హైకోర్టు న్యాయమూర్తుల తీరును తప్పు పట్టడం, సుప్రీం కోర్టులో పలుసార్లు అడ్వకేట్ల తీరుపై ఆగ్రహించడం కూడా చూశాం. సంచలనం సృష్టించిన తిరుపతి లడ్డూ కేసు ధర్మాసనంలో ఆయన లేరుగానీ కోర్టు ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం ఈ కాలంలో జరిగిందే. మరీ ముఖ్యంగా అయోధ్య రామ మందిరానికి అధికారికంగా కాషాయ వస్త్రాల్లో వెళ్లి అదేపనిగా పొగిడి రావడం, తాజాగా వినాయక చవితి వేడుకలకు ప్రధాని మోడీని ఆహ్వానించడం ఆయనను విమర్శలకు గురి చేసింది. మళ్లీ ఇటీవల అయోధ్య తీర్పుకు ముందు దైవ సన్నిధిలో కూర్చున్నట్టు చెప్పడం కూడా వార్తలకూ వ్యాఖ్యలకు కారణమైంది. ఏమైనా తనపైన చరిత్ర ఎలాటి తీర్పునిస్తుందో తెలియదని సి.జె.ఐ భూటాన్ పర్యటనలో స్వయంగా సందేహం వెలిబుచ్చడం విశేషం. తన స్థానంలో నూతన సి.జె.ఐ గా సంజీవ్ ఖన్నా పేరు సిఫార్సు చేయడానికి కూడా ఆయన రెండు మూడు రోజులు అధిక సమయం తీసుకున్నట్టు ఈలోగా కొలీజియంలో కొన్ని నియామకాల సిఫార్సులను ఆమోదింప చేసుకోవడానికి ప్రయత్నాలు చేశారని కూడా కథనాలు వచ్చాయి. జస్టిస్ సంజీవ్ ఖన్నా తొలుత ఢిల్లీ తీస్ హజారీ కోర్టులలో వివిధ రకాల ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు నిర్వహించారు. 2019 జనవరిలో ఢిల్లీ హైకోర్టు నుంచి నేరుగా సుప్రీం కోర్టుకు నియామకం పొందిన ఆయన చాలా మంది సీనియర్లను అధిగమించి అత్యున్నత కోర్టుకు వచ్చారు. ఈ తరహాలో సుప్రీం కోర్టు న్యాయమూర్తులైన వారు పది మంది కూడా వుండరని చెబుతున్నారు. ఢిల్లీ హైకోర్టులో ప్రదీప్ నంద్ర జోగ్, రాజేంద్ర మీనన్‌లు ఖన్నా కన్నా సీనియర్లు. అయినా వారిని కాదని ఖన్నాను ఎంపిక చేయడంలో ఒక కారణం వుందని న్యాయ వర్గాలు విమర్శ చేశాయి. సీనియార్టీ ప్రకారం సి.జె.ఐ ల సిఫార్సు జరుగుతుంది గనక ఆయన ఆరు నెలలకు మించి వుండరు. అదే వారిని నియమిస్తే కేంద్రం అనుకున్న ప్రకారం తదుపరి సి.జె.ఐ ల నియామకం కుదరదు. ఇప్పుడు సి.జె.ఐ గా సంజీవ్ ఖన్నా 2025 మే 13న పదవీ విరమణ చేస్తే తర్వాత జస్టిస్ గవారు ఆ స్థానంలోకి వచ్చి మరో ఆరు నెలలు వుంటారు. ఆపైన జస్టిస్ సూర్యకాంత్ సి.జె.ఐ కావడమే గాక 15 నెలలు వుంటారు. ఈ సమయం కీలకమైందని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం.

### వివాదాస్పద న్యాయమూర్తులు

జస్టిస్ చలమేశ్వర్ తదితరులు సంచలనంగా మీడియాతో మాట్లాడినప్పుడు న్యాయ వ్యవస్థలో వస్తున్న పరిణామాలపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు.

# ప్రజాపాలన అంటే ఇదేనా

భద్రాచలం,మాది ప్రజా పాలన అంటూ పదే పదే వల్లె వేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్రంలో కక్షపూరిత పాలన సాగిస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. పదకొండు నెలల పాలనలో సాధించేదేమీ లేదన్నారు. కక్షసాధింపు ధోరణితో కూడుకున్న పాలన సరికాదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలనను గాలికొదిలేసిన మంత్రులు విదేశీ యాత్రల్లో విహరిస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందన్నారు. కేటీఆర్ కుటుంబ సభ్యులు తెలంగాణ సంప్రదాయం ప్రకారం దావత్ చేసుకుంటే దానిని రేవ్ పార్టీగా చిత్రీకరించి రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. భవిష్యత్ అంతా బీఆర్ఎస్‌దేనని, కార్యకర్తలు అధైర్యపడకుండా ముందుకు సాగాలన్నారు. పాలక ప్రభుత్వాలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల గొంతునొక్కే ప్రయత్నం చేస్తే అంతకంతకూ ముందుకు పోతామని రేగా స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానే రామకృష్ణ, చర్ల మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, ఆకోజు సునీల్‌కుమార్, కణితి రాముడు, కోల రాజు, రేసు లక్ష్మి, రామిరెడ్డి, ప్రకాశ్, గుంజా ఏడుకొండలు, సీతామహాలక్ష్మి, కీసర యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# రంగంలోకి కేసీఆర్!

హైదరాబాద్,తెలంగాణ రాజకీయాల్లో జన్వాడ ఫామ్ హౌస్ కేసు సంచలనంగా మారింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు చెందిన జన్వాడ ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిదంటూ సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో సుమారు 35మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో పురుషులు, మహిళలు ఉన్నారు. అక్కడ విదేశీ మద్యం సహా భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ యాక్ట్ సెక్షన్ 34 కింద కేసు నమోదు చేశారు. అయితే, ఈ పార్టీలో కొందరు డ్రగ్స్ ను కూడా వినియోగించినట్లు ప్రచారం జరిగింది. పార్టీలో పాల్గొన్న కొందరికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. ఓ వ్యాపారవేత్త కొకైన్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. దీంతో ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆయనను అదుపులోకి తీసుకొని విచారించారు. పోలీసుల విచారణలో కేటీఆర్ బావమరిది ఆఫర్ చేస్తేనే తాను కొకైన్ తీసుకున్నట్లు ఆయన చెప్పినట్లు ప్రచారం జరుగుతున్నది. ఇంతకూ కొకైన్ రాజ్ పాకాలకు ఎక్కడి నుండి వచ్చింది.. దీని వెనక ఉన్న ముఠా ఎవరు? ఎన్నేళ్ల నుండి డ్రగ్స్ సరఫరా అవుతుందనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఫామ్‌హౌస్ పార్టీ కేసులో ఏ1గా ఫామ్‌హౌస్ సూపర్‌వైజర్ కార్తిక్, ఏ2గా రాజ్ పాకాలను చేర్చారు. అయితే, రాజ్ పాకాల పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసులో విషయంలో ఉదయం 10 గంటలకు ఎక్సైజ్ కార్యాలయం, 2గంటలకు మోకిలా పోలీస్ స్టేషన్ విచారణకు రావాలని రాజ్ పాకాలకు పోలీసులు ఆదేశించినప్పటికీ ఆయన దుమ్మా కొట్టారు. మొబైల్ స్విచ్ఛాఫ్ చేసుకుని అందుబాటులోకి రాలేదు. దీంతో రాయదుర్గంలోని ఓరియన్ విల్లాలో రాజ్ పాకాల ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించేందుకు అక్కడికి వెళ్లగా.. విల్లాకు తాళంవేసి ఉండటంతో వారు కొద్దిసేపు అక్కడే వేచి ఉన్నారు. సమీపంలోని మరో విల్లాలో ఉన్నారని సమాచారం రావడంతో అధికారులంతా అక్కడికి వెళ్లారు. ఈలోగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అక్కడికి చేరుకొని ఆందోళనకు దిగారు. సెర్చ్ వారెంట్ లేకుండా ఎలా తనిఖీ చేస్తారని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్ కేసుపై కేటీఆర్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రశ్నించినందుకే రాజకీయంగా సమాధానం చెప్పలేక ఇలాంటి కుట్రలకు తెరతీస్తున్నారని, మా ధైర్యాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా దావత్ చేసుకోవడం తప్పా..? గృహ ప్రవేశం సందర్భంగా బంధువులను పిలిచి దావత్ ఇచ్చారు. కొందరు రేవ్ పార్టీ అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం అది కుటుంబ పార్టీ మాత్రమేనని.. అందులో చిన్న పిల్లలతో పాటు వృద్ధులు, కుటుంబాలకు చెందిన భార్యాభర్తలు పాల్గొన్నారని కేటీఆర్ అన్నారు. జన్వాడ ఫామ్‌హౌస్ పార్టీలో డ్రగ్స్ వినియేగించారనే వార్తలు రావడంతోపాటు.. కేటీఆర్ సతీమణికూడా పాల్గొన్నారని ప్రచారం జరగడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. బీజేపీ ఎంపీలు బండి సంజయ్, రఘునందన్ రావులు మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి కీలక వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఫాంహౌజ్ లో రేవ్ పార్టీ కేసును కేసును కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. పార్టీలో పాల్గొన్న వారందరి పేర్లను బహిర్గతం చేయాలని, డ్రగ్స్ వినియోగం విషయంపై నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ అనుబంధం కారణంగానే ఈ కేసులో విషయాలను బయటకు రాకుండా కాంగ్రెస్ పెద్దలు పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోందని అన్నారు. రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫామ్ హౌస్, దాని పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరా ఫుటేజ్‌లను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మరోవైపు కొందరు కాంగ్రెస్ నేతలు మీడియా ముందుకొచ్చి కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా కేటీఆర్‌ను ఎదుర్కోలేక కుటుంబ సభ్యులను టార్గెట్‌గా చేసుకొని అసత్య ప్రచారం చేస్తున్నారని, రాజకీయాల్లో ఇలాంటి పరిణామాలు సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఈ కేసుపై ఇప్పటి వరకు పోలీసులు మీడియా ముఖంగా ఎలాంటి ప్రకటనలు చేయలేదు. దీంతో నిజంగానే పార్టీలో డ్రగ్స్ వినియోగం జరిగిందా అనే అంశం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత నుంచి ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. అయితే, తాజాగా జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ కేసుకు సంబంధించి కేసీఆర్ స్పందించారు. ఈ కేసుకు సంబంధించిన విషయాల గురించి స్వయంగా రాష్ట్ర డీజీపీకి కేసీఆర్ ఫోన్ చేసి ఆరా తీశారు. పార్టీ కేసుకు సంబంధించి ఫామ్ హౌస్ యజమాని రాజ్ పాకాల, అతని కుటుంబ సభ్యుల గృహాలపై పోలీసులు ఉ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలపై డిజిపితో ఫోన్లో కేసీఆర్ మాట్లాడుతూ .. సర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎందుకు చేస్తున్నారని, వెంటనే సోదాలను ఆపాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్ పాకాల, అతని సోదరుడు శైలేంద్ర గృహాలలో సోదాలను నిర్వహిస్తున్న తీరుపై కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

## రాజకీయాల్లో హత్య ఉండవు..

అమరావతి,రాజకీయాల్లో హత్యలు ఉండవని.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే తాజా ఉదాహరణ అని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌సీఎల్‌టీలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయారన్నారు. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు, జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది ఆస్తుల వివాదం కాదని.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని.. చివరికి జగన్ తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశారంటూ మండిపడ్డారు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పదమన్నారు. షర్మిలకిచ్చిన రూ.200 కోట్లు జగన్‌కు ఎక్కడివని ప్రశ్నించారు. 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఇప్పటికీ ఐటీ, ఈడీ ఎందుకు స్పందించడంలేదని అడిగారు. గత నాలుగైదు రోజులుగా పుంఖానుపుంఖాలుగా జగన్ అక్రమాస్తుల రగడ మీడియాలోనే కాదు, పబ్లిక్‌గా జరుగుతుంటే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల్లో కదలికలేవి అని నిలదీశారు. క్విడ్ ప్రో కో 1.0, క్విడ్ ప్రో కో 2.0 పై కేసులన్నీ ఇప్పటికైనా ఒక కొలిక్కి తేవాలని.. ఒక ఆర్థిక నేరస్థుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేమిటని అన్నారు. 136 డిశ్చార్జి పిటిషన్లు వేసి తనపై కేసుల విచారణను ముందుకు సాగకుండా ఆర్థిక ఉగ్రవాది ఇలా న్యాయవ్యవస్థకే కొరుకుడు పడని కొయ్యగా మారితే, దర్యాప్తు సంస్థలకే పెను సవాళ్లు విసురుతుంటే భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదమన్నారు. భారత శిక్షాస్మృతికే అవమానమన్నారు.'కుటుంబ యుద్ధం - అక్రమాస్తుల కోసం సిగసట్లు - జగన్ పొలిటికల్ సూసైడ్" అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే అనేక మంది వైసీపీని వీడుతున్నారని.. సురక్షిత ఆశ్రయం కోసం వేరే పార్టీల్లో చేరుతున్నారన్నారు. ఇక భవిష్యత్తులో జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటికలలే అని.. అందుకే ఎవరికి వారు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న ఆరాటంతో ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్‌గా పోటీబడి వైసీపీ నుంచి దూకేస్తున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సగం మునిగిపోయిన నావ, పూర్తిగా మునిగిపోకముందే అందరూ దూకేయడం బెటర్ అని ఉచిత సలహా ఇచ్చారు. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయమని.. పాత కేసులకు తోడు కొత్త కేసులు అనేకం ఆయన్ని మింగేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో జగన్‌తో ఉంటే అది ఆత్మహత్యాసదృశ్యమే అంటూ వ్యాఖ్యలు చేశారు. "కొడుకుగా తల్లిదండ్రులను మోసం చేశాడు. అన్నగా చెల్లెళ్లకు మోసం చేశాడు. పార్టీ పెట్టి నాయకులను, కార్యకర్తలను మోసం చేశాడు. అధికారం చేపట్టి అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడు" అంటూ మండిపడ్డారు.

## ఇస్రో కీలక అప్‌డేట్

న్యూఢిల్లీ, అక్టోబర్ 28: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మినిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ కొత్త షెడ్యూల్‌ను వెల్లడించారు. చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి సరికొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో ఆ ఊపుతో.. తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గగన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతం తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది రేయింబవళ్లు చేసిన కృషితో ఈ మిషన్ సిద్ధమవుతున్నట్లు ఇస్రో చీఫ్ ఇటీవలే వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నది. ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరుగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది. మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది అంటే 2025లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

## దీపావళికి ముందే దిగజారుతున్న పరిస్థితి

న్యూఢిల్లీ, దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగుల బెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. సోమవారం ఉదయం ఢిల్లీలో ఏక్యూఐ 328 వద్ద నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ముఖ్యంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఏక్యూఐ 357 గా నమోదైనట్లు పేర్కొంది. ఇక అక్షర్‌ధామ ఆలయం వద్ద 357గా గాలి నాణ్యత నమోదైనట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నట్లు వెల్లడించింది. గాలి నాణ్యత క్షీణించడంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు.

# ఇజ్రాయిల్ మిసైళ్ల వర్షం.. రక్తంతో తడిచిన ఇరాన్




ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసిన ఈ దాడి ప్లాన్ సడన్‌గా జరిగింది కాదు. గత కొంత కాలంగా దీనిపై వాడీ వేడి చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇరాన్‌పై దాడి చేస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో అనే సందేహంలో ఇంత కాలం పొడిగించారు. అలాగని, ఇరాన్ కూడా యుద్ధాన్ని అంత త్వరగా కోరుకోవట్లేదు. అందుకే, ఇజ్రాయెల్ చేసిన తాజా దాడిని కావాలనే తక్కువ చేస్తూ చూపిస్తోంది. పెద్దగా నష్టం జరగలేదని సర్ధుకుపోతోంది. అయితే, యుద్ధానికున్న లక్షణమే చిలికి చిలికి గాలివానగా మారడం. అదే ఇప్పుడు ప్రపంచాన్ని భయపడుతోంది.

ఇరాన్ పై ఇజ్రాయెల్ ప్రణాళికాబద్ధమైన వైమానిక దాడులు

ఇరాన్‌పైన ఇజ్రాయెల్ చేసిన ఈ తాజా దాడి గురించి ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ నాలుగు రోజుల కిందే హింట్ ఇచ్చారు. హట్జెరిమ్ ఎయిర్‌బేస్‌లోని వైమానికి బృందాలను సందర్శించిన సందర్భంగా.. ఇరాన్‌ను ఎదురుదెబ్బ కొట్టాలని ఇజ్రాయెల్ భావిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇరాన్‌పై ప్రణాళికాబద్ధమైన వైమానిక దాడులు ఇజ్రాయెల్ సైనిక శక్తిని ప్రపంచానికి తెలియజేస్తాయని గాలంట్ అన్నారు. అక్కడ వైమానిక దళ సిబ్బందితో యుద్ధ వ్యూహాలపై చర్చించిన సందర్భంలో. ఇరాన్‌పై దాడి చేసిన తర్వాత, ప్రతి ఒక్కరూ ఇజ్రాయెల్ శక్తిని, సైనిక సంసిద్ధతను, సైనిక శిక్షణ ప్రక్రియను అర్థం చేసుకుంటారని తెలిపారు. ఇజ్రాయెల్‌కి హాని కలిగించడానికి ప్రయత్నించే శత్రువులు భారీ మూల్యం చెల్లించవలసి ఉ ంటుందని కూడా రక్షణ మంత్రి గాలంట్ హెచ్చరించారు.

ఇరాన్ చమురు, అణు స్థావరాలపై దాడులు చేయొద్దనే డిమాండ్

అయితే, ఇరాన్‌పై దాడి ప్లాన్ ఆకస్మాత్తుగా జరిగింది కాదు. కొన్ని వారాలుగా.. ఆ మాట కొస్తే.. కొన్ని నెలలుగా మల్లగుల్లాలు పడి నిర్ణయించుకున్న దాడి. ఇరాన్‌లో ఏయే లక్ష్యాలపై దాడి చేయాలనే ప్లాన్ ఇజ్రాయెల్ అగ్ర నాయకులు, అమెరికా అధ్యక్షుడు బైడెన్ మధ్య సుదీర్ఘ సంభాషణల తర్వాత జరిగింది. ఇందులో భాగంగా, ఇరాన్ చమురు పరిశ్రమల పైన, ఆ దేశ అణు స్థావరాలపైన దాడులు చేయొద్దనే డిమాండ్‌కు కట్టుబడి నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా, అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు, ఈ చివరి రెండు వారాల్లో, యుద్ధాన్ని తీవ్రతరం చేయొద్దని అమెరికా కోరింది. అందుకే, ఇరాన్‌పై దాడికి సమయం తీసుకుంది ఇజ్రాయెల్. అలాగే, కేవలం సైనిక స్థావరాలు మాత్రమే లక్ష్యంగా తాజా దాడులకు దిగింది.అయితే, దీనికి ముందే.. అక్టోబర్ 12న ఇరాన్‌పై సైబర్ దాడులకు దిగింది ఇజ్రాయెల్. దీనితో ఇరాన్ ప్రభుత్వంలోని దాదాపు మూడు కీలకమైన శాఖలకు అంతరాయం కలిగించింది. ఇరాన్ న్యాయ వ్యవస్థ, శాసన, కార్యనిర్వాహక శాఖలపైన మాత్రమే కాకుండా ఇరాన్ ప్రభుత్వంలోని దాదాపు ప్రతి శాఖపైన ఈ సైబర్ అటాక్స్ ప్రభావం పడింది. దాదాపు అన్ని శాఖల సమాచారం చోరీ జరిగిందని ఇరాన్ అధికారులు కూడా వెల్లడించారు. ఇంధన పంపిణీ, మున్సిపల్ సేవలు, రవాణ, ఓడరేవుల వంటి కీలకమైన నెట్‌వర్క్‌లపైన కూడా సైబర్ దాడులు జరిగినట్లు తెలిపారు.

అమెరికా ఎన్నికల ముందు యుద్ధాన్ని తీవ్రతరం చేయొద్దని వినతి

అయితే, ఇరాన్ కీలక శాఖలపై భారీ స్థాయిలో జరిగిన సైబర్ దాడులను ఇరాన్ సీరియస్‌గా తీసుకున్నప్పటికీ ఇజ్రాయెల్‌పై తక్షణ దాడులకు ప్రయత్నించలేదు. సైబర్ దాడులపై విచారణ చేపట్టినట్లు తెలిపింది. ఈ పరిణామం తర్వాత, ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసిన ఈ తాజా దాడిని ఇరాన్ చాలా తక్కువ చేసింది. ఇరాన్ రాజకీయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇజ్రాయెల్‌పై అమెరికా నియంత్రణను కనిపించకుండా చేయడానికి, ఇజ్రాయెల్ అహంకారాన్ని కాపాడుకోవడానికి ఇది ఒక వ్యూహాత్మక చర్య అని తెలుస్తోంది. అందుకే, ఇరాన్ అధికారిక మీడియా తాజా దాడిని తక్కువ చేసి చూపించడమే కాకుండా, నష్టంపై స్పష్టమైన నివేదికను అందించలేదు. అయితే, ఈ దాడిలో ఇరాన్‌కు చెందిన ఇద్దరు సైనికులు చనిపోయినట్లు ఇరానియన్ ఆర్మీ ప్రకటించింది. అలాగని, ఇరాన్ మౌనంగా ఉంటుందని అనుకోలేని పరిస్థితి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఈ దాడుల పర్వం ఇంతటితో ఆగదని నిపుణులు చెబుతున్న మాట. ప్రస్తుతం అమెరికా ఎన్నికల నేపథ్యంలో ఇజ్రాయెల్ కాస్త నెమ్మదిస్తున్నట్లు ఉన్నా%%% ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ తక్కువ చేసి చూపించినా.. రాబోయే రోజుల్లో ఇరు దేశాల మధ్య ఘర్షణలు పెరుగుతాయనే సూచనలు ఉన్నాయ్.

ఇరాన్, శాసన కార్యనిర్వాహక శాఖలపై సైబర్ దాడులు

ఇజ్రాయెల్ దాడుల్ని ముందుగానే ఊహించిన ఇరాన్ అన్ని రకాలుగా సిద్ధంగా ఉంది. అక్టోబర్ 1న ఇరాన్ దాడులు చేసిన తర్వాత.. ఇరాన్‌పై అమెరికా ఆంక్షలు విధించడంతో ఇరాన్ మరింత అప్రమత్తం అయ్యింది. ఈ క్రమంలోనే, ఇరాన్ తన అరబ్ పొరుగు దేశాలకు, గల్ఫ్‌లోని యుఎస్ మిత్రదేశాలకు కూడా గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌పై దాడులు చేయడంలో ఇజ్రాయెల్‌కు సహాయం చేయడానికి గల్ఫ్ దేశాల్లో భూభాగాలు గానీ, గగనతలాన్ని గానీ ఉపయోగిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించింది.

నష్టంపై స్పష్టమైన నివేదికను అందించిన ఇరాన్

ఆయా గల్ఫ్ దేశాల్లో అమెరికా రక్షణలో ఉన్న చమురు స్థావరాలను ఇరాన్ పేల్చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, జోర్డాన్, ఖతార్ వంటి చమురు సంపన్న రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని రహస్య దౌత్య మార్గాల ద్వారా ఈ హెచ్చరిక చేసినట్లు తెలుస్తోంది. అయితే, అమెరికా నేతృత్వంలోని అరబ్ దేశాలు ఈ యుద్ధంలో పాలు పంచుకోడానికి ఇప్పటికైతే సిద్ధంగా లేవు. ఇటీవల ఆ దేశాలు సంయుక్తంగా దీనిపై ప్రకటన కూడా చేశారు. తమ భూభాగాలను విదేశీ యుద్ధ లక్ష్యాల కోసం అనుమతించమని వెల్లడించాయి.

గల్ఫ్ లోని యూఎస్ మిత్రదేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరిక

అయితే, అంతర్జాతీయ నివేదికల ప్రకారం, ఒకవేళ గల్ఫ్ దేశాలు ఇజ్రాయెల్ కోసం తమ భూభాగాన్ని కానీ, గగనతలాన్ని కానీ అనుమతిస్తే.. వారు కూడా యుద్ధంలోకి దిగాల్సి వస్తుందని ఇప్పటికే అమెరికాకు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, ఈ శక్తి-సంపన్న గల్ఫ్ దేశాలు యుద్ధంలోకి దిగితే తమ చమురు కేంద్రాలు ప్రధాన లక్ష్యాలుగా మారవచ్చునడంలో సందేహం లేదు. అయితే, ప్రపంచంలో అత్యధికంగా ఉన్న అమెరికన్ దళాలలో ఒక భాగం గల్ఫ్ దేశాల్లోనే ఉంది. కాబట్టి, వీటిపైన ఏదైనా సైనిక చర్య జరిగితే అది అమెరికా దళాలకు భారీ ప్రమాదం జరుగుతుంది. ఇదే జరిగితే అమెరికా కూడా ప్రత్యక్షంగా యుద్ధ రంగంలోకి దిగే అవకాశం ఉంటుంది. ఇది ఇరాన్‌కు సహాయంగా ఇతర ఇస్లామిక్ దేశాలను పురిగొల్పుతుంది. తర్వాత జరిగేది మధ్య ప్రాచ్యం మసి కావడమే. ఈ పరిణామాలు ప్రపంచ యుద్ధానికి కూడా దారి తీసే అవకాశం ఉంటుంది. ఇప్పుడు ఇరాన్, ఇజ్రాయెల్ ఘర్షణ ప్రపంచదేశాలను ఆందోళనకు గురిచేస్తోంది.

# దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ

హైదరాబాద్,దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ వచ్చేసింది. దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీ దేవిని ఆడ పడుచులు పూజిస్తారు. తమకు సిరి, సంపదలు కలుగజేయాలని కోరతారు. అన్నింటికి మంచి ధన త్రయోదశి రోజు బంగారం కొనాలన్న కోరిక ఉంది. ధన త్రయోదశికి వ్యాపారులు ఆఫర్లు ప్రకటించారు. పండగ సమయంలో బంగారం, వెండి కొనడం కామన్. పసిడి ప్రియులకు బంగారం లాంటి వార్త. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లోనే.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా కొంచెం తగ్గాయి. అయితే పెరిగినప్పుడు వేలల్లో పెరగడం, తగ్గినప్పుడు మా÷-తరం వందల్లో తగగ్గడం మార్కెట్ పరిస్థితికి అద్దం పడుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, ద్రవ్యోల్బణం, రూపాయితో డాలర్ మారకం విలువ ఆధారంగా బంగారం ధరలో మార్పు జరుగుతుంటుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.73, 590గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణం లో కూడా ఇదేవిధంగా ఉంది. 22 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. విజయవాడ విశాఖపట్టణంలో కూడా ఇదేవిధంగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,590గా ఉంది. కోల్ కతాలో రూ.73,590గా ఉంది. ఢిల్లీలో రూ.73,740గా ఉంది. చెన్నైలో రూ.73,590గా ఉంది. ముంబై, కోల్ కతా, చెన్నైలో మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. ఢిల్లీలో కాస్త ఎక్కువగా ఉంది. రూ.80,430గా ఉంది. వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండిపై రూ.100 పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,06,900గా ఉంది. చెన్నై, కేరళ, విజయవాడ, విశాఖపట్టణంలో ఇలానే ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్ కతా, పుణెళిలో కిలో వెండి ధర రూ.97,900గా ఉంది. బెంగళూరులో కిలో వెండి ధర రూ. 96 వేల 900గా ఉంది. ఇకపోతే ధన త్రయోదశి 2024 వచ్చేసింది. హిందువులకు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన ఈ పండగ అక్టోబర్ 29న మంగళవారం జరగనుంది. పవిత్రమైన ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాదంతా శుభం జరుగుతుందని, ఆరోగ్యం, సిరిసంపదలు నిండుతాయని హిందువులు విశ్వసిస్తుంటారు. ప్రత్యేకమైన ఈ రోజున ధన్వంతరీ, లక్ష్మీ దేవి, వినాయకుడు, కుబేర దేవతలను పూజిస్తుంటారు. బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలు కొనుగోలు చేసి దేవుళ్లను పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అయితే ధన త్రయోదశి సందర్భంగా బంగారం కొనే విషయంలో కస్టమర్లు అజాగ్రత్తగా ఉండకూడదు. బంగారం స్వచ్ఛతను క్షుణ్ణంగా తనిఖీ చేసుకున్నాకే కొనుగోలు చేయాలి. కొంతమంది వ్యాపారులు తక్కువ స్వచ్ఛత కలిగిన బంగారాన్ని విక్రయించడానికి ప్రయత్నించే అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఎలాంటి మోసాలకు తావివ్వకుండా మీకు మీరే స్వచ్ఛతను పరిశీలించుకోవడం చాలా ఉత్తమం. అందుకు సులభమైన ఐదు మార్గాలు ఉన్నాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండం హాల్‌మార్క్ బంగారం నాణ్యత పరిశీలనలో



అత్యంత విశ్వసనీయమైనది. బంగారం స్వచ్ఛతను ఈ మార్క్ నిర్ధారిస్తుంది. హాల్‌మార్క్‌లో క్యారెట్లలో స్వచ్ఛత, స్వర్ణకారుడి గుర్తింపు వంటి సమాచారం ఉంటుంది. హాల్‌మార్క్ ఉన్న బంగారు ఆభరణాల ప్రతి ముక్కకు ఒక ప్రత్యేకమైన హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ ఉంటుంది. గోల్డ్ ప్రామాణికతను నిర్ధారించడంలో ఈ నంబర్ సహాయపడుతుంది. బిస్ కేర్ యాప్‌ని ఉపయోగించి ఈ నంబర్‌ను ధ్రువీకరించుకోవచ్చు. ఆభరణాల స్వచ్ఛత, రిజిస్ట్రేషన్, హాల్‌మార్కింగ్ సెంటర్ వంటి సమాచారాన్ని మీరే స్వయంగా తెలుసుకోవచ్చు. బంగారం కొనాలనుకునే వారు యాప్ స్టోర్‌లో బీఐఎస్ కేర్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా హెచ్‌యూఐడీని గుర్తించవచ్చు. తద్వారా మీరు కొంటున్న బంగారం నిజమైనదా కాదా అని మీరే నిర్ధారించుకోవచ్చు. ఇందులో స్వర్ణకారుడి వివరాలతో పాటు హాల్‌మార్కింగ్ సెంటర్‌కు సంబంధించిన సమాచారం కూడా ఉంటుంది. బంగారు ఆభరణాలు వివిధ రకాల స్వచ్ఛత స్థాయిలలో ఉంటాయి. నాణ్యతను తరచుగా క్యారెట్‌లలో కొలుస్తారు. సాధారణంగా ధన త్రయోదశి సమయంలో 22 క్యారట్ల బంగారాన్ని ఎక్కువగా కొంటుంటారు. అయితే 24 క్యారెట్ల బంగారం ఎక్కువ నాణ్యత కలిగివుంటుంది. బంగారం నాణ్యతను అక్కడికక్కడే వేగంగా గుర్తించేందుకు అయస్కాంతాన్ని ఉపయోగించవచ్చు. నిజమైన బంగారం అయస్కాంతానికి అతుక్కోదు. ఒకవేళ అతుక్కున్నా అటు ఇటు కదలాడినా అది స్వచ్ఛమైనది కాదని అనుమానించవచ్చు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే బంగారు బరువు, క్యారెట్, హాల్‌మార్క్ ధృవీకరణతో కూడిన పూర్తి బిల్లును నగల వ్యాపారి నుంచి తీసుకోవాలి. భవిష్యత్తులో అమ్మకాలు లేదా విక్రయాల విషయంలో ఈ బిల్లు ఉపయోగపడుతుంది.

### భద్రాచలం ప్రసాద నెయ్యి స్వచ్ఛమే

భద్రాచలం,భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి నివేదనకు, ప్రసాదాల కోసం వాడే ముడిసరకులు నాణ్యమైనవేనని హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీ నిర్ధరించింది. తిరుమలలో లడ్డూ తయారీకి కల్తీ నెయ్యిని వినియోగించారంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో భద్రాచలం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్ రమాదేవి అప్రమత్తమయ్యారు.

## కాళేశ్వరం డిపిఆర్‌కు కెసిఆర్ ఆమోదం

హైదరాబాద్,కాళేశ్వరం డీపీఆర్‌ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై విచారణ సాగింది. ఇందుకు సంబంధించిన దస్త్రాలను కమిషన్‌కు అందించారు. కాళేశ్వరం డిజైన్లను ్గ÷నైల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్‌కు సంబంధించిన దస్త్రాలు, మూడు బ్యారేజీల వివరాలను సమర్పించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

## వైఎస్ దిగి రావాలి

హైదరాబాద్,వైఎస్ రాజశేఖరరెడ్డి జీవించి ఉన్న సమయంలో గడప దాటి ఎరుగని కుటుంబ సభ్యులు ఇప్పుడు ఏకంగా రోడ్డునే పడ్డారు. ఎవరు బయటకు లాగారు? ఎవరు రోడ్డెక్కించారన్నది పక్కన పెడితే.. మొత్తంగా నాలుగు మాసాల కిందట రాజకీయంగా వీధిన పడితే.. ఇప్పుడు ఆస్తుల పరంగా వీధి పోరాటాలకు దిగారు. ఈ తరహా పరిస్థితిని బహుశ రాజశేఖరరెడ్డి ఎప్పుడూ ఊహించి ఉండరు. ఎందుకంటే.. ఆయన జీవితంలో అనేక మంది వివాదాలను సెటిల్ చేశారనే పేరుంది. మాజీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి కుటుంబంలో తగాదాలు వస్తే.. గుట్టు చప్పుడు కాకుండా సర్దుబాటు చేసింది వైఎస్సేనని ఒక సందర్భంలో ఆయన చెప్పుకొన్నారు.అదేవిధంగా కనుమూరి బాపిరాజు, పర్వతనేని ఉపేంద్రల కుటుంబ వ్యవహారాలను కూడా వైఎస్ రాజశేఖరరెడ్డి సర్దుబాటు చేశారని రాజకీయ వర్గాలు చెబుతాయి. ఇక, ఎంతో పెద్ద కుటుంబం అయిన వైఎస్ ఫ్యామిలీ(రాజారెడ్డి పిల్లలు)లో ఆస్తుల వివాదాలు.. పంపకాలు వంటివి మూడో కంటికి తెలియకుండా సాగిపోయాయంటే.. పెద్దన్నగా రాజశేఖరరెడ్డి వ్యవహరించిన తీరు ను స్పష్టం చేసింది.కొన్నాళ్ల కిందట వైఎస్ రాజశేఖరరెడ్డి, వివేకానందరెడ్డిల ఏకైక సోదరి విమలమ్మ ఇదే చెప్పుకొచ్చారు. తమ కుటుంబంలో ఎప్పుడూ పొరపొచ్చాలు రాలేదని.. ప్రతి విషయాన్నీ ఎంతో జాగ్రత్తగా కూర్చుని చర్చించుకుని పరిష్కరించుకున్నారని ఆమె చెప్పుకొచ్చారు.అందుకే.. అంత పెద్ద కుటుంబంలో.. ఎన్ని ఆస్తులు ఉన్నాయో.. ఎవరెవరికి ఏమేం పంచుకున్నారో.. కూడా మూడో వ్యక్తికి తెలియనంతగా వైఎస్ కుటుంబం జాగ్రత్త పడింది. కానీ, ఇప్పుడు అనూహ్య పరిణామాలకు రాజకీయ వివాదాలు, విభేదాలు, కక్షలు తోడై.. వైఎస్ కుటుంబం నడిరోడ్డున పడి నగుబాటు అవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.ప్రస్తుతం జరుగుతున్న వివాదాలు.. మీడియాకు హైప్ కావొచ్చు.. లేదా ఓ వర్గం రాజకీయ నేతలకు విందు కూడా కావొచ్చు. కానీ, ఎంతో గుంభనంగా వ్యవహరించిన వైఎస్ కుటుంబానికి వన్నె తీసుకురాబోవన్నది వాస్తవం. అంతేకాదు.. వైఎస్ అంటే కరడుగట్టిన అభిమానం ఉన్న పెద్దలు కూడా ఎటూ తేల్చుకోలేని పరిస్థితిని ప్రస్తుత వివాదం కల్పించడం మరో విషయం.వెరసి.. ఈ వ్యవహారంలో జగన్ అనుసరిస్తున్న తీరు తప్పయితే.. ఆయనే ఆత్మ విచారం చేసుకుని.. పరిస్థితిని చక్కదిద్దాలి. లేకపోతే.. వైఎస్ కుటుంబానికి మిగిలి ఉన్న పెద్దనాయకుడిగా.. పెట్ట కుటుంబ సభ్యుడిగా ఆయనే నవ్వుల పాలవుతారు. ఇదే సమయంలో వైఎస్ పేరుతో ఆయన చేస్తున్న రాజకీయం, వ్యాపారాలు కూడా అనుమానపు చట్రంలో బంధీలవుతాయి.షర్మిల ఆవేదన, ఆక్రోశంలో అర్థం పరమార్థం సంగతి ఎలా ఉన్నా..జగన్ అనుసరిస్తున్న తీరు ఇప్పుడు చర్చగా మారింది. వాస్తవాలు ఎలా ఉన్నా.. సోదరిని సంతృప్తి పరచడమే ఇప్పుడు జగన్ ముందున్న ప్రథమ కర్తవ్యంగా భావించాల్సిన అవసరం ఉంది.

## తీవ్ర జనాభా సంక్షోభం..

సెంట్రల్ డెస్క్: చైనా తీవ్ర జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కొద్దికాలంగా చైనాలో జననాల రేటు గణనీయంగా తగ్గిపోతూ వస్తోంది. దేశవ్యాప్తంగా పిల్లల నమోదు గణనీయంగా తగ్గడంతో వేలాది ప్రసిద్ధ కిండర్ గార్టెన్లు (పాఠశాలలు) మూతపడుతున్నాయి. అధికారిక నివేదిక ప్రకారం.. 2023లో పాఠశాలల సంఖ్య 14,808 తగ్గి 274,400కి పడిపోయిందని చైనా విద్యా మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక పేర్కొంది.చైనా జననాల రేటు పడిపోవడం తాజా సూచికలో ఇది వరుసగా రెండోసారి. జనాభా సంక్షోభ ప్రభావం ముఖ్యంగా విద్యతోపాటు అనేక రంగాలపై పడుతున్నట్లుగా కనిపిస్తోంది. కిండర్ గార్టెన్‌లో చేరిన పిల్లల సంఖ్య వరుసగా మూడో సంవత్సరం క్షీణించింది. మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం.. గత ఏడాది 11.55 శాతం లేదా 5.35 మిలియన్లు తగ్గి 40.9 మిలియన్లకు చేరుకున్నాయని హాంకాంగ్‌లోని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ నివేదించింది.

వరుసగా రెండో ఏడాది క్షీణించిన జనాభా :

అలాగే, ప్రాథమిక పాఠశాలల సంఖ్య కూడా 5,645 తగ్గి 143,500కి 2023లో 3.8 శాతం పడిపోయింది. ఈ క్షీణత చైనాలో విస్తృత జనాభా మార్పును సూచిస్తుంది. ఇక్కడి జనన రేట్లు, మొత్తం జనాభా రెండూ తగ్గుతూనే ఉన్నాయి. భవిష్యత్ ఆర్థిక వృద్ధికి తీవ్రమైన ముప్పును కలిగిస్తుంది. ఇది ఇప్పటికే మందగిస్తోందని పోస్ట్ నివేదిక పేర్కొంది. గత ఏడాదిలో చైనా జనాభా వరుసగా రెండో సంవత్సరం 1.4 బిలియన్లకు పడిపోయింది. రెండు మిలియన్లకు పైగా క్షీణించింది. 2023లో చైనాలో 9 మిలియన్ల జననాలు మాత్రమే నమోదయ్యాయి. 1949లో రికార్డులు ప్రారంభమైనప్పటి నుంచి అతి తక్కువ సంఖ్యగా చెప్పవచ్చు.

2050 నాటికి 500 మిలియన్లకు జనాభా :

తగ్గుతున్న జననాల రేటు ఫలితంగా చైనా గత ఏడాదిలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలిచింది. చైనా జంటల సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఒకవైపు జననాల రేటు, సంతానోత్పత్తి రేట్లు పడిపోయినప్పటికీ, వృద్ధుల జనాభాలో కూడా గణనీయమైన పెరుగుదల కనిపిస్తోంది. 60 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు గల చైనా జనాభా 2023 చివరినాటికి 300 మిలియన్లకు చేరుకుంది. 2035 నాటికి 400 మిలియన్లను దాటి 2050 నాటికి 500 మిలియన్లకు చేరుకుంటుందని అంచనాలు సూచిస్తున్నాయి. ఈ నెల ప్రారంభంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని జిన్హువా వార్తా సంస్థ నివేదించింది.పోస్ట్ నివేదిక ప్రకారం.. కిండర్ గార్టెన్‌లు సీనియర్ సిటిజన్‌ల సంరక్షణ కేంద్రాలుగా మారిపోతున్నాయి. పాఠశాల సిబ్బందిలో చాలా మందిని వృద్ధుల సంరక్షణ కోసం నియమించారు.దశాబ్దాల నాటి కఠినమైన ఒక బిడ్డ విధానం చైనీస్ వృద్ధుల సంఖ్యను పెంచుతోంది. చైనా తీవ్రమైన జనాభా సంక్షోభానికి దశాబ్దాల నాటి ఒక బిడ్డ విధానమే కారణమని అధికారులు పేర్కొన్నారు. అయితే, 2016లో ఈ విధానం రద్దు అయింది. ఆ తర్వాత చైనాలోని జంటలను ఇద్దరు పిల్లలను కనేందుకు అనుమతించింది. చైనా 2021లో జనాభా విధానాన్ని సవరించింది. పెరుగుతున్న ఖర్చుల కారణంగా జంటలు ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉండాలనే వ్యక్తులు ముగ్గురు పిల్లలను కలిగి ఉండేలా వీలు కల్పించారు.

# జమిలి వస్తే పవన్ సీఎం నా ?



అమరావతి,ఏపీలో రాజకీయాలు ప్రస్తుతం ఆసక్తికరంగా ఉన్నాయి. టీడీపీ కూటమిలో జనసేన బీజేపీ ఉన్నాయి. అయితే టీడీపీ పెద్ద పార్టీగా కీలకంగా ఉంది. చంద్రబాబు తన అనుభవంతో ఏపీకి నాలుగవ సారి సీఎం అయ్యారు. చంద్రబాబు అనుభవాన్ని గౌరవిస్తామని ఆయనతో అందుకే పొత్తు పెట్టుకున్నామని పవన్ ఇప్పటికి చాలా సార్లు చెప్పారు.అయితే టీడీపీ కూటమి ఇదే మాదిరిగా అయిదేళ్ళు సాగితే మాత్రం చంద్రబాబు విజయవంతంగా అయిదేళ్ల పాలనను ముఖ్యమంత్రిగా పూర్తి చేసుకుంటారు. అలా కాకుండా 2026 చివరలో కానీ 2027 మొదట్లో కానీ జమిలి ఎన్నికలు వస్తే కనుక చాలా రాజకీయ పరిణామాలు మారిపోతాయని అంటున్నారుఎందుకంటే ప్రస్తుతం కేంద్రంలో బీజేపీకి ఏపీలో టీడీపీతో చాలా పని ఉంది. టీడీపీ మద్దతు చాలా అవసరం. ఆ మద్దతుతోనే మోడీ మూడోసారి ప్రధాన మంత్రి అయ్యారు. అది కాదు అని టీడీపీ అనుకుంటే మాత్రం జాతీయ స్థాయిలో చాలా రాజకీయాలు అనూహ్యంగా మారిపోతాయి.అందువల్లనే బీజేపీ చంద్రబాబుని అత్యంత గౌరవంగా చూసుకుంటోంది. ఇక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2029 దాకా అధికారాన్ని ఉంచుకోకుండా ఎందుకు జమిలి పాట పాడుతోంది అన్నది చూస్తే బీజేపీకి చాలా ఆలోచనలు ఉన్నాయని అంటున్నారు. ఊతకర్ర తో నడిచే ప్రభుత్వంలో ఇబ్బందికరంగా ఉంటుందని మోడీ షా భావిస్తున్నారు.అందుకే వీలైనంతవరకూ జమిలి ఎన్నికలు పెట్టించి జాతీయ అజెండాతో దేశవ్యాప్తంగా ప్రజల మనసులను చూరగొంటే పూర్తి మెజారిటీ దక్కుతుందని అలా కాంగ్రెస్ ని పక్కన పెట్టేసి తాము మరింత కాలం అధికారంలో కొనసాగవచ్చు అన్నది ఒక పక్కా ప్లాన్ గా ఉంది అని అంటున్నారు.అపుడు నితీష్ కుమార్ చంద్రబాబుల మద్దతు అవసరం ఉండదని కూడా భావిస్తోంది. ఇక జమిలి ఎన్నికలు కనుక వస్తే ఏపీలో ఏమి జరుగుతుంది అన్నది కనుక చూస్తే ఏపీలో ఈసారి బీజేపీ జనసేన అత్యధిక సీట్లను డిమాండ్ చేస్తాయని అంటున్నారు. మొత్తం 175 అసెంబ్లీ సీట్లలో 75 సీట్లు ఈ రెండు పార్టీలు కోరుతాయని అంటున్నారు. అంటే అపుడు టీడీపీ 100 సీట్లకు మాత్రమే పరిమితం అయి పోటీ చేయాల్సి ఉంటుందని అంటున్నారు.2024 ఎన్నికల్లో టీడీపీ 144 సీట్లకు పోటీ చేస్తే బీజేపీ జనసేన కేవలం 31 సీట్లకే పోటీ చేశాయి. కానీ ఈసారి అలా కాకుండా జనసేన తన బలాన్ని విస్తరించుకుంటోంది.వైసీపీ నుంచి నేతలను గట్టిగా ఆయా చోట్ల ఉన్న వారిని తీసుకుంటోంది.తన బలాన్ని గోదావరి జిల్లాల నుంచే కాకుండా ఉత్తరాంధ్రాలో పాటు రాయలసీమ దాకా విస్తరించుకునే యోచనలో ఉంది అని అంటున్నారు.అలాగే బీజేపీ కూడా తన బలాన్ని మధ్య కోస్తా ఉత్తరాంధ్రా జిల్లాలతో పాటు సీమలోనూ పెంచుకోవాలని చూస్తోంది. ఇక జమిలి ఎన్నికల తరువాత ఏపీలో ముఖ్యమంత్రి సీటు విషయంలో కచ్చితంగా షేరింగ్ ఉంటుందని అంటున్నారు. అపుడు వచ్చిన సీట్లను ఆధారం చేసుకుని జనసేన బీజేపీ ఒక వంతుగా, టీడీపీ మరో వంతుగా పాలన సాగించేలా ఒప్పందం కుదుర్చుకుంటారు అని ప్రచారం అయితే సాగుతోంది.ఇందులో ఎంతవరకూ నిజం ఉందో తెలియదు కానీ జనసైనికులు పవన్ అభిమానులు మాత్రం ఈసారి ఎన్నికలు అంటూ వస్తే మాత్రం పవన్ కళ్యాణ్ కచ్చితంగా సీఎం అవుతారని అంటున్నారు. పవన్ ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారని ఆయన ఇక అయ్యేది సీఎం గానే అని అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రచారాలు ఎంత వరకూ ఆచరణలోకి వస్తాయో అన్నది. జమిలి ఎన్నికలు మాత్రం బీజేపీకే మేలు అన్నది అందరికీ తెలిసిందే. మరి బీజేపీ ఏపీలో వేసే పాచికలు రాజకీయాలను భవిష్యత్తుని ఊహించగలమని అంటు న్నారు.

# నటి జెత్వానీ కేసులో వైసీపీ నేతకు భారీ షాక్

అమరావతి,ముంబైకి చెందిన నటి కాదంబరి జెత్వానీని, ఆమె కుటుంబాన్ని విజయవాడ పోలీసులు వేధించారన్న కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. అసలు జెత్వానీపై కేసు పెట్టిన వైసీపీకి నాయకుడు.. కుక్కల విద్యాసాగర్ కారణంగానే జెత్వానీని వేధించారని ఏపీ సీఐడీ పోలీసులు గుర్తించారు. తొలుత ఈ కేసును విజయవాడ పోలీసులు విచారించారు. తర్వాత.. విచారణ ముందుకు సాగడం లేదని గుర్తించిన ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది.దీంతో కేసు విచారణలో వేగం పుంజుకుంది. కుక్కల విద్యాసాగర్‌ను ఈ కేసులో ఏ-1గా పేర్కొన్నారు. అయితే.. ఈ కేసులో తనను అన్యాయంగా ఇరికించారంటూ.. హైకోర్టులో కుక్కల విద్యాసాగర్ పిటిషన్ వేశారు. తన రిమాండ్ రిపోర్ట్ క్వాష్ చేయాలంటూ పిటిషన్‌లో ఆయన అభ్యర్థించారు. అయితే.. ఇటు నటి జెత్వానీ తరపున, అటు కుక్కల విద్యాసాగర్ తరఫున ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు.. విద్యాసాగర్ పిటిషన్‌ను కొట్టేసింది.దీంతో కుక్కల విద్యాసాగర్ రిమార్ రిపోర్టు కొనసాగనుంది. ఇక, ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నీ, డీసీపీ, సీఐల విచారణ కూడా కొనసాగనుంది. ఇప్పటికే వీరు పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్లను కూడా హైకోర్టు తోసి పుచ్చింది. మొత్తంగా జెత్వానీ కేసులో వైసీపీ నేతతో పాటు.. ఐపీఎస్‌లను విచారించేందుకు తాజాగా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు దోహద పడనున్నాయి.




ఇదీ కేసు..

ముంబైకి చెందిన జెత్వానీ.. ఓ ప్రముఖ వ్యాపార వేత్తపై అక్కడే ఫిర్యాదు చేశారు. అయితే.. ఈ వ్యాపార వేత్తకు.. వైసీపీకి సంబంధాలు ఉండడంతో ఆయన అప్పటి ప్రభుత్వ పెద్దలను ఆశ్రయించారు. ఈ క్రమంలో కుక్కల విద్యాసాగర్ ద్వారా.. తన భూమిని జెత్వానీ ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారం టూ.. ఇబ్రహీం పట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాల క్రమంలో జెత్వానీ సహా ఆమె కుటుంబ సభ్యులను విజయవాడ పోలీసులు అరెస్టు చేసి వేధించారన్నది కేసు.

# జగన్ చీకటి జీవోలన్నీ పబ్లిక్ డొమైన్ లోకి!



అమరావతి,జగన్ పాలనలో పారదర్శకత అన్నది దేవతావస్త్రమే అన్నట్లుగా పరిస్థితి ఉండేది.జగన్ చెప్పే మాటల్లో, పాలనలో ఎక్కడా పారదర్శకత కనిపించేది కాదు. ఆయన ముఖ్యమంత్రి హోదాలో ఉత్తుత్తి ఆదేశాలు ఇచ్చేవారు. ఆ సంగతి తెలుసు కనుక అధికారులు జగన్ ఆదేశాలను ఇసుమం తైనా పట్టించుకునే వారు కాదు. ప్రభుత్వం జీవోలు విడుదల చేసేది కానీ అవి ఎవరికీ ఎక్కడా కనిపించేవి కావు. కోర్టులకు మాత్రం తమ ప్రభుత్వం అత్యంత పాదర్శ కంగా పాలన సాగిస్తోందని చెప్పుకునేది. కానీ ఆచరణలో మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించేది. ఏపీలో జగన్ మోహన్ రెడ్డి ఇదేళ్ల పాలనా ఇలాగే సాగింది.జగన్ హయాంలో ప్రభుత్వం ఎన్నో రహస్య జీవోలను ఇచ్చింది. ప్రతి జీవో పబ్లిక్ డొమైన్ లో ఉండాలని అన్ని శాఖలను ప్రభుత్వం ఆదేశించేది. జగన్ ఐదేళ్ల పాలనలో జీవోలన్నీ పబ్లిక్ డొమైన్ లో ఉండాలన్న ఆదేశాలను కనీసం నాలుగు సార్లు జారీ చేసింది. అయితే ఆ ఆదేశాలు జగన్ అధికారంలో ఉన్నంత కాలం అమలు కాలేదు. అంటే జగన్ ఉత్తుత్తి ఆదేశాలు ఇచ్చారన్న మాట. ఇప్పుడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కీలక నిర్ణయం తీసుకుంది. ఇంత కాలం రహస్యంగా ఉంచిన జగన్ హయాంలోని జీవోలన్నిటినీ పబ్లిక్ డొమైన్ లో ఉంచాలని నిర్ణయించింది. ఆ రహస్య జీవోలన్నిటినీ జీఓఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయించాలని నిర్ణయించింది. 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకూ రహస్యంగా ఉంచిన అన్ని జీవోలనూ ఆ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మేరకు ఇంత కాలం గోప్యంగా ఉన్న జీవోలన్నిటినీ ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఉత్తర్వులు జారీ చేసింది. జీఓఐఆర్ వెబ్‌సైట్ ప్రారంభమైన 2008 నుంచి ఇప్పటివరకూ అన్ని జీఓలు అందుబాటులో ఉన్నప్పటికీ, వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకు జారీ అయిన జీఓలు మాత్రమే అందుబాటులో లేవని సాధారణ పరిపాలన శాఖ వెల్లడించింది. ఇప్పుడు వాటన్నిటినీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది.

# పండగ ప్రయాణానికి రైల్వే ప్రత్యేక చర్యలు !

అమరావతి, ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు సుఖంగా సౌకర్యవంతంగా చేర్చే క్రమంలో పూర్తి బాధ్యత కల్పించే దిశగా దక్షిణ మధ్య రైల్వే చర్యలు ప్రారంభించింది. పండుగ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిన రైల్వే శాఖ వెయిటింగ్ లిస్టు నియంత్రించేందుకు అదనపు కోచ్లను సైతం ఏర్పాటు చేస్తుంది.టికెట్ బుకింగ్ సౌలభ్యం కోసం అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిరంతర నిఘాను ఏర్పాటు చేసింది. ఐఆర్టిసి సహకారం సమన్వయంతో పండుగ ప్రయాణానికి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీపావళి మరో పండుగల సమయంలో భారీ ప్రయాణీకుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తుంది.పండుగ సీజన్లో రైలు ప్రయాణానికి పెరిగిన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించడానికి సన్నద్ధమైంది. పండుగ, సెలవుల సీజన్‌లో ప్రయాణికుల అదనపు రద్దీకి అనుగుణంగా ప్రత్యేక రైళ్లను ప్రముఖ మార్గాల్లో నడుపుతున్నారు.ఈ సీజన్‌లో దక్షిణ మధ్య రైల్వే సుమారు 850 ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసింది, వెయిట్‌లిస్ట్‌లో ఉన్న ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సౌకర్యవంతంగా చేరుకోవడానికి వీలుగా ఇప్పటికే ఉన్న రైళ్లకు అదనపు కోచ్‌లు జత చేస్తోంది. సాఫీగా టికెటింగ్‌ను సులభతరం చేయడానికి, ప్రధాన స్టేషన్లలో 14 అదనపు కౌంటర్లతో సాధారణ టికెటింగ్ కౌంటర్లను సైతం ఏర్పాటు చేసింది.డిమాండ్ ఆధారంగా కౌంటర్ల సంఖ్యను పెంచే ప్రణాళికలు సైతం సిద్ధం చేసింది. అదనంగా, సౌత్ సెంట్రల్ రైల్వే అధిక ప్రయాణ సమయాల్లో క్యూలు, రద్దీని సమర్థవంతంగా నిర్వహించడానికి స్టేషన్‌లలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ టిక్కెట్ చెకింగ్ సిబ్బందిని బలోపేతం చేసింది.%సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, విజయవాడ, గుంటూరు, తిరుపతి మొదలైన అన్ని ప్రధాన స్టేషన్లలో ప్రధాన కార్యాలయాలు,




డివిజన్ల నుండి అధికారులు ప్రయాణికుల రద్దీని వ్యక్తిగతంగా పర్యవేక్షించడానికి,సమీక్షించడానికి ప్రత్యేక సిబ్బందిని సైతం నియమించింది.రైళ్లలోని అన్ని రిజర్వ్‌డ్ కోచ్‌లను పర్యవేక్షించడానికి తగినంత టిక్కెట్ చెకింగ్ సిబ్బందిని నియమించారు, టికెట్ లేని ప్రయాణాన్ని నిరోధించడానికి, ప్రయాణీకుల సౌకర్యాన్ని నిర్ధారించడానికి ప్రత్యేక టిక్కెట్ చెకింగ్ బృందాలను ఏర్పాటు చేశారు. స్టేషన్లలోని క్యాటరింగ్ స్టాల్ నిర్వాహకులు డిమాండుకు తగినంతగా సరిపడా ఆహార పదార్థాలను ఉంచుకోవాలని ఆదేశించారు.తగినన్ని ఆన్‌బోర్డ్ క్యాటరింగ్ సేవలను అందించడానికి ఐ ఆర్ టి సి తో సమన్వయం చేస్తోంది. అదనంగా, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కూడా స్టేషన్లలో రద్దీని నిర్వహించడానికి పండుగ సీజన్లో ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి అనేక చర్యలను చేపట్టింది. వీటిలో విస్తృతమైన సీసీటీవీ పర్యవేక్షణ ఉంటుంది.స్టేషన్లు, ప్లాట్‌ఫారమ్‌లు, రైళ్లలో సంచరించే ప్రాంతాల్లో అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి అక్రమార్కులపై నిఘా, ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. అంతేకాకుండా, ఆకస్మిక తనిఖీలను నిర్వహించడానికి ఆర్పిఎఫ్ అధికారులు, పర్యవేక్షక సిబ్బందిని కూడా స్టేషన్లలో నియమించారు.

# తెలంగాణ,ఏపీతో పాటు ఆ రాష్ట్రాలకు ఊహించని దెబ్బ !

హైదరాబాద్,భారత్‌లో 2025లో జగనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. 2025లో జనగణన ప్రారంభమై 2026 వరకు కొనసాగుతుందని తెలిపాయి. ఆ తర్వాత లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మొదలై 2028కి ముగుస్తుందని తెలిపాయి. జనాభా ఆధారంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరిగినట్లైతే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఉత్తరాది రాష్ట్రాలకే దీనివల్ల అనుకూల పరిస్థితులు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

### దక్షిణాది రాష్ట్రాలకు నష్టం

వాస్తవానికి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 82, ఆర్టికల్ 170 ప్రకారం.. దేశంలో ప్రతి పదేళ్లకొకసారి జనగణన నిర్వహించాలి. జనాభా నిష్పత్తి ఆధారంగానే లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల సరిహద్దులు నిర్ణయించాలి. అలాగే రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యపై నిర్ణయం తీసుకునేందుకు పునర్విభజన కమిషన్ కూడా ఏర్పాటుచేస్తారు. అయితే గత 50 ఏళ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. గతంలో కుటుంబ నియంత్రణ పాటించాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సూచించాయి. వీటిని దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు పాటించలేదు. అందుకే ప్రస్తుత జనాభా పరంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### 50 ఏళ్లుగా ఆగిపోయిన పక్రియ

ఇప్పటిదాకా దేశంలో 1952, 1963, 1973, 2002లో.. కేవలం నాలుగుసార్లు మాత్రమే నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. ప్రస్తుతం మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973లో నిర్ణయించడం జరిగింది. అప్పట్లో దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకంగా మారుతుందని భావించిన కేంద్రం.. జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసింది. దీంతో ఈ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను 2001 వరకు నిలిపివేసింది. అయితే 2002లో పునర్విభజన జరపాలని అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే సర్కార్ భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణాదికి చెందిన మిత్రపక్ష పార్టీలు ఈ ప్రక్రియను అడ్డుకున్నాయి. దీంతో ఈ నిషేధాన్ని 2026 వరకు పొడిగించారు. ఇలా మొత్తం గత 50 ఏళ్లుగా దేశంలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ఆగిపోయింది.

### ఉత్తర భారత్‌కు ఎక్కువ స్థానాలు

ఒకవేళ 2025 జనాభా ప్రతిపాదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు మొత్తం కలిపి 165 స్థానాలు మాత్రమే ఉంటాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మిగిలిన 24 రాష్ట్రాలకు 683 స్థానాలు ఉంటాయని చెబుతున్నారు. ఇందులో ఎక్కువ స్థానాలు ఉత్తర భారత్‌కే వెళ్తాయి. ఇక తెలంగాణలో ప్రస్తుతం 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. డిలిమిటేషన్‌లో కేవలం మూడు లేదా నాలుగు స్థానాలు పెరిగే ఛాన్స్ ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక ఏపీలో ప్రస్తుతం 25 ఎంపీ స్థానాలు ఉండగా.. అక్కడ కూడా కేవలం నాలుగు లేదా ఐదు స్థానాలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.



దేశ విభజనకు దారి తీస్తోందా ?

మరోవైపు ఉత్తరప్రదేశ్‌లో 63 స్థానాలు పెరిగి 143 స్థానాలు అవుతాయని చెబుతున్నారు. దీనివల్ల యూపీ, రాజస్థాన్, బీహార్, మహారాష్ట్ర ఈ నాలుగు రాష్ట్రాల్లో ఎక్కువ సీట్లు సాధించినా దేశంలో అధికారంలోకి రావొచ్చు. దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలకు దేశాన్ని పాలించే అవకాశం కోల్పోయే అవకాశం ఉంటుంది. ఉత్తర భారత్‌లో సీట్లు పెంచుకొని బీజేపీ లబ్ధి పొందాలని చూస్తోందనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఒకవేళ ఇలాంటిదే జరిగితే భవిష్యత్తులో ఉత్తర భారత్, దక్షిత భారత్ ప్రజల మధ్య విభజనకు దారి తీసే పరిస్థితులు వచ్చే అవకాశాలున్నాయని కూడా నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికి అది కొవిడ్ వల్ల వాయిదా పడింది. మహమ్మారి ప్రభావం దేశంలో తగ్గినప్పటికీ కేంద్రం దీనిపై ఫోకస్ పెట్టలేదు. మరోవైపు జనగణన లేకపోవడంతో ఆర్థిక డేటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతుందని పలువురు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు 2011 జనాభా లెక్కల ఆధారంగానే వీటికి సంబంధించిన గణంకాలు చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు కనిపించడం లేదని చెబుతున్నారు. ఇక దేశ జీడీపీలో చూసుకుంటే 35 శాతం వాటా దక్షిణాది రాష్ట్రాలదే ఉంది. తలసరి ఆదాయంలో కూడా జాతీయ సగటు కంటే అధికంగా నమోదు చేసుకొని మొదటి 5 స్థానాల్లో ఉన్నాయి. మిగతా 24 రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణ భారత రాష్ట్రాలే ఆర్థికంగా బలంగా ఉన్నాయి. పన్నుల వాటాలో కూడా ఎక్కువ భాగం దక్షిణాది రాష్ట్రాల నుంచే కేంద్రానికి వెళ్తుంది. కానీ పన్నుల కేటాయింపులో మాత్రం అత్యధికంగా ఉత్తర భారత్‌లోనే ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపులో కూడా అన్యాయం జరుగుతోందని.. డీలిమిటేషన్ వల్ల పరిస్థితులు మరింత దిగజారిపోతాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఏపీలో విద్యుత్ రగడ.. వైసీపీ వర్సెస్ టీడీపీ!



అమరావతి,ఏపీ రాజకీయాలు అంటేనే హాట్ టాపిక్. నిన్న మొన్నటి వరకు వరదలు, కృష్ణానదిలో బోట్ల వ్యవహారం.. తర్వాత.. కాదంబరి జెత్వానీ, ఆ తర్వాత.. షర్మిల ఆస్తులు.. ఇలా రోజుకొక రూపంలో రాజకీయాలు మారుతూనే ఉన్నాయి. ఇక, ఇప్పుడు విద్యుత్ చార్జీల వ్యవహారం మరింతగా సెగలు కక్కుతోంది. విద్యుత్ కంపెనీలకు(డిస్కమ్) వస్తున్న నష్టాలను.. ప్రజలపై మోపుతున్నారంటూ.. వైసీపీ నాయకులు నిప్పులు చెరుగుతున్నారు.యూనిట్‌కు రూ.1.67 పైసలు చొప్పున నవంబరు బిల్లుల నుంచి వసూలు చేసుకునేందుకు ఏపీ ఈఆర్ సీ(ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి) అనుమతినివ్వడాన్ని వైసీపీ నాయకులు తీవ్రస్థాయిలో తప్పుబడుతున్నారు. ఇలా చేయడం కూటమి ఇచ్చిన ఎన్నికల హామీలకు విరుద్ధమంటూ.. స్వయంగా జగన్ పోస్టు చేశారు. ఎన్నికలకుముందు విద్యుత్ చార్జీలను పెంచబోమంటూ.. కర్నూలు, అనంతపురం సభల్లో చంద్రబాబు చెప్పిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.ఇక, మరికొందరు నాయకులు కూటమికి 164 సీట్లు ఇచ్చినందుకు.. కూటమి ప్రభుత్వం.. 167 పైసల భారాన్ని ప్రజలపై మోపు తోందంటూ.. వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇవే కామెంట్లతో వైసీపీ సోషల్ మీడియా నిండిపోయింది. ఇక, ఇటు వైపు ప్రభుత్వ పక్షం కూడా.. అంతే దీటుగా సమాధానం చెబుతోంది. అసలు విద్యుత్ చార్జీలను పెంచిందే.. వైసీపీ ప్రభుత్వమని మంత్రులు గొట్టిపాటి రవి, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర వంటివారు ఫైరయ్యారు.జగన్ హయాంలో 9 సార్లు విద్యుత్ పెంచిన వైసీపీ నాయకులు ఇప్పుడు.. గగ్గోలు పెట్టడం ఏంటని.. వారు ప్రశ్నిస్తున్నారు. ప్రతి విషయాన్నీ రాజకీయం చేస్తున్నారని వారు మండిపడ్డారు. అంతేకాదు.. అసలు ఇప్పుడు పెంచుతున్న 1.67 రూపాయల చార్జీల భారం కూడా ..జగన్ పాలనలో చేసిన పాపమేనని దుయ్యబడుతున్నారు. ఈ పరిణామాలతో ఏపీ రాజకీయం కాకోంగింది.

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో మొత్తం 70 మంది డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్?వర్లు జరిగాయి. ఈ మేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, ధరణి స్థానంలో భూమాత, పెండింగ్ భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేకాంశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు తెలిస్తోంది.

## భువనగిరిలో రిమాండ్ ఖైదీ పరార్ ?

యాదాద్రి భువనగిరి, భువనగిరి సబ్ జైలు రిమాండ్ ఖైదీ భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ నుంచి పరారయ్యాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఈనెల 17వ తేదీన భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసులో మహ్మద్ ఖాజా ఖాన్ అనే వ్యక్తిని జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా భువనగిరి సబ్ జైలుకు తరలించారు. 22వ తేదీన మెడికల్ చెక్ అప్ నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లిన సమయంలో పోలీసుల కళ్లు కప్పి పరారయ్యాడు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com